సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 304 పేజీలు: 6 మంగళవారం 18-3-2025 వెల: 5/రూ -

విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606



## కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ని ఆదర్శంగా తీసుకోండి

**కనిగిరి కంగారు మదర్ కేర్ యూనిట్ కై అసెంబ్లీలో ప్రస్తావించిన ఉగ్ర**

**ఉగ్రనరసింహారెడ్డి ని అభినందించిన స్పీకర్, మంత్రి, ఎమ్మెల్యే**




కనిగిరి: అస్త్రం ప్రతినిధి : ప్రజలు ఓట్లు వేశారు పదవి లభించింది హాయిగా ఉందాము అనుకునే ప్రస్తుత సమాజంలో ఓట్లు వేసిన ప్రజలకు తన వంతు సేవా కార్యక్రమాలు అందించాలని భావించేవారు నూటికో కోటికో ఒక్కరు ఉంటారు. ఆ కోవకు చెందినవారే కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అనక తప్పదు.

- మిగతా 2వ పేజీలో

# ఎస్సీ వర్గీకరణకు ఓకే

## ఏకసభ్య కమిషన్ నివేదికకు మంత్రివర్గం ఆమోదం



- మూడు కేటగిరీలుగా ఎస్సీలు
- గ్రూప్-1, 2, 3గా రెల్లి, మాదిగ, మాల ఉపకులాల వర్గీకరణ
- ఈ సమావేశాల్లోనే అసెంబ్లీకి నివేదిక
- ప్రత్యేక చర్చ అనంతరం కేంద్రానికి
- రాష్ట్రం యూనిట్‌గా అమలుకు నిర్ణయం
- విభేదిస్తున్న మాల సామాజిక వర్గం
- రాష్ట్రం యూనిట్.. 200 రోస్టర్ పాయింట్లు

అమరావతి, ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ సమర్పించిన నివేదికకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. సోమవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ నివేదికను ఆమోదించారు. దీనిని ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రవేశ పెట్టనున్నారు. అనంతరం, దీనిపై ప్రత్యేక చర్చను చేపట్టి సభ ఆమోదం తీసుకుని.. ఆ వెంటనే కేంద్రానికి పంపించనున్నారు. కాగా.. ఏకసభ్య కమిషన్ రాష్ట్రంలోని ఎస్సీలను గ్రూప్-1, 2, 3లుగా విభజించింది. గత ఏడాది నవంబరు 15న ఏకసభ్య కమిషన్‌ను నియమించిన ప్రభుత్వం 2

- మిగతా 2వ పేజీలో



## ఖలిస్తానీ శక్తుల భరతం పట్టండి

- న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌కు మోదీ విజ్ఞప్తి
- భారత వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డాగా మారనివ్వొద్దని సూచన
- భారత్, న్యూజిలాండ్ మధ్య ఆరు ఒప్పందాలపై సంతకాలు

న్యూఢిల్లీ: ద్వీపదేశమైన న్యూజిలాండ్‌లో ఖలిస్తానీ శక్తుల ప్రాబల్యం నానాటికీ పెరుగుతుండడం, భారత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. ఆయా శక్తులను కఠినంగా అణచివేయాలని న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌కు విజ్ఞప్తి చేశారు. భారత వ్యతిరేక కార్యకలాపాలకు న్యూజిలాండ్‌ను అడ్డాగా మారనివ్వకూడదని కోరారు. మోదీ, లక్సన్ సోమవారం



# పదేళ్లలో రూ.16.35 లక్షల కోట్లు

**బ్యాంకులు రైటాఫ్ చేసిన మొత్తమిది లోక్‌సభలో నిర్మలా సీతారామన్ వెల్లడి**

న్యూఢిల్లీ, మార్చి 17: గత పది ఆర్థిక సంవత్సరాల్లో దాదాపు రూ.16.35 లక్షల కోట్ల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏలు) లేదా మొండి బాకీలను బ్యాంకులు రైటాఫ్ చేసినట్టు కేంద్ర ప్రభుత్వం సోమవారం పార్లమెంట్‌కు తెలియజేసింది. ఇందులో అత్యధికంగా రూ.2,36,265 కోట్లను 2018-19 సంవత్సరంలో.. అత్యల్పంగా రూ.58,786 కోట్లను 2014-15 సంవత్సరంలో రైటాఫ్ చేసినట్టు పేర్కొంది. 2023-24లో రూ.1,70,270 కోట్లు, అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో రూ.2,16,324 కోట్లను బ్యాంకులు రైటాఫ్ చేసినట్టు లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. భారత రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) మార్గదర్శకాలు, బ్యాంకుల బోర్డులు ఆమోదించిన విధానం

- మిగతా 2వ పేజీలో

## వలంటీర్లు అప్పుడెలా గుర్తొచ్చారు?


**కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు**

**వలంటీర్ వ్యవస్థను కొనసాగించి.. వేతనం రూ.10 వేలు చేస్తామని చెప్పిందెవరు?**

**వలంటీర్లను నమ్మించి దగా చేయడం దారుణం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు**



అమరావతి: 'రాష్ట్రంలో వలంటీర్ వ్యవస్థే లేదని చంద్రబాబు ప్రభుత్వం చెబుతోంది. అదే వాస్తవమైతే విజయవాడ వరద బాధితులకు సహాయ, సహకారాలు అందించేందుకు వలంటీర్లు కావాలని అధికారిక ఉత్తర్వులిచ్చి.. వలంటీర్ల సేవలు ఏవిధంగా వినియోగించుకున్నారు' అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వస్తే వలంటీర్ వ్యవస్థను కొనసాగించడంతో పాటు వేతనాలు రూ.10 వేలకు పెంచుతామని నమ్మించి, 2.56 లక్షల మందిని కూటమి ప్రభుత్వం దగా చేసిందని మండిపడ్డారు. వలంటీర్లకు గౌరవ వేతనాల పెంపు అంశంపై వైఎస్సార్‌సీపీ సభ్యులు అడిగిన ప్రశ్న సోమవారం



## రాష్ట్రంలో మండే ఎండలు

**పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టంలో 42.8 డిగ్రీల ఉష్ణోగ్రత**

అమరావతి: రాష్ట్రంలో ఎండ తీవ్రత అధికమైంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉత్తరాంధ్రలోని 40 మండలాల్లో సోమవారం ఎండ తీవ్రత అధికంగా నమోదైంది. పార్వతీపురం మన్యం జిల్లాలో 12, అనకాపల్లిలో 11, విజయనగరంలో 10, శ్రీకాకుళం జిల్లాలో 7 మండలాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే రాష్ట్రంలోని మరో 78 మండలాలపై కూడా భానుడు తన ప్రతాపం చూపించాడు. పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టంలో అత్యధికంగా 42.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. విజయనగరం జిల్లా తుమ్మికపల్లిలో 42.6, అనకాపల్లి జిల్లా నాతవరం, ప్రకాశం జిల్లా పెద్దారవీడు, నంద్యాల జిల్లా గోనవరంలో 42.1, కర్నూలు జిల్లా నన్నూర్‌లో 41.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## అపాయింట్‌మెంట్ ఇవ్వండి

**బీసీ రిజర్వేషన్ల అంశంపై అన్ని పార్టీల నేతలం వచ్చి కలుస్తాం: ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ**

**రాష్ట్ర అసెంబ్లీ రెండు బిల్లులను ఆమోదించిందని వెల్లడి**



హైదరాబాద్: రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే అంశంలో సహకరించాలని ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మోదీని కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరుతూ సోమవారం రాత్రి లేఖ రాశారు. "రాష్ట్ర అసెంబ్లీలో చేసిన తీర్మానం మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కులగణన సర్వే నిర్వహించాం. ఆ సర్వే నివేదికల ఆధారంగా రాష్ట్రంలోని బీసీలకు విద్య, ఉద్యోగ రంగాల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర అసెంబ్లీలో రెండు బిల్లులను పెట్టి చర్చించాం. అన్ని రాజకీయ

# కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ని ఆదర్శంగా తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

తమ సమస్యలు పరిష్కరించు కునేందుకు పదవిని అంటగట్టిన ప్రజలకు తన వంతు సేవా కార్యక్రమాలు అందించాలని భావిస్తూ అసెంబ్లీలో తనదైన గళం వినిపించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారు ఉగ్ర నరసింహారెడ్డి. అసెంబ్లీలో శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి ప్రాంత వైద్యశాలల కై ప్రస్తావించారు. ఇందుకు గాను సంబంధిత శాఖ మంత్రి సత్య కుమార్ సమాధానం ఇవ్వడమే కాకుండా కనిగిరి శాసన సభ్యులు ఉగ్రనరసింహారెడ్డి ని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో పాటు అసెంబ్లీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, సహచర శాసన సభ్యులు అభినందించి ప్రశంసించారు. కనిగిరి తరహా మదర్ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకాశం జిల్లాలోని శాసన సభ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఉగ్రనరసింహారెడ్డిని తనతో సహా మిగిలిన శాసనసభ్యులు కూడా ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేకంగా అసెంబ్లీలో ప్రస్తావించారు. కనిగిరి ప్రభుత్వాస్పత్రిలో కంగారు మదర్ కేర్ సెంటర్ ను పూర్తిగా సొంత నిధులు, దాతల సహకారంతో నిర్మించారు. ఈ మదర్ చైల్డ్ కేర్ రాష్ట్రంలోనే మొదటగా కనిగిరిలోనే ఏర్పాటు చేయడం జరిగింది. ఇది చాలా అద్భుతంగా ఉంది. ఒక కార్పొరేట్ ఆసుపత్రి తరహాలో కనిగిరిలో నిర్మించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ కనిగిరి హాస్పిటల్ కు వెళ్ళి చూడాలనుకుంటున్నట్లు వెల్లడించారు.ఇదే తరహాలో అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే ఇలాంటి సేవ ముఖ్యం అన్నారు. అనంతరం స్పీకర్ రఘురామ కృష్ణ రాజు స్పందిస్తూ మంత్రి సత్య కుమార్ యాదవ్ సమాధానం ఇవ్వటమే కాకుండా ఆదర్శప్రాయంగా మా ఉగ్రనరసింహ రెడ్డి ని తీసుకోవలన్నారు. మంత్రితో పాటు మరికొంతమంది శాసన సభ్యులను కూడా ఆ ఫెసిలిటీ చూపెడితే అది ఇంకెంతో మందికి స్ఫూర్తి దాయకంగా ఉంటుందని స్పీకర్ అన్నారు.

# ముంబై నటి జత్వానికి మహిళా ఐక్యవేదిక మద్దతు

## వేధింపుల కేసు త్వరగా తేల్చాని డిమాండ్

**విజయవాడ:**ముంబై నటి కాదంబరి జత్వానీకి మహిళా ఐక్య వేదిక మద్దతుగా నిలిచింది. జత్వానీపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని, మహిళలపై వేధింపుల కేసులు త్వరితంగా పరిష్కరించాలని మహిళా ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా నటి జత్వానీ మాట్లాడుతూ... తన మీద పెట్టిన తప్పుడు కేసులు వెంటనే ఎత్తివేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మినిస్టర్ వంగలపూడి అనిత తనకు న్యాయం చేయాలన్నారు. ’నేను, నా కుటు-ంబం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటు-న్నాం. నా కుటు-ంబం ఎన్నో వేధింపులకు గురైంది. నా మీద ఎన్నో అక్రమంగా తప్పుడు కేసులు పెట్టారు.. వాటన్నింటినీ వెంటనే తీసివేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను’ అని అన్నారు. ఇంత వరకు ఫోరెన్సిక్ రిపోర్టు రాలేదన్నారు. తన కేసును సీఐడీకి షిఫ్ట్ చేసిన తర్వాత ఇంత వరకు నిందితుల మీద ఎటు-వంటి యాక్షన్ తీసుకోలేదని తెలిపారు. కుక్కల విద్యాసాగర్ బెయిలు మీద బయటకు వచ్చి యెదేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. కుక్కల విద్యాసాగర్, జిందాల్ ఢిల్లీ కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ పెట్టి తనను వేధిస్తున్నారని తెలిపారు. విద్యాసాగర్ వెనక జిందాల్ ఉండి నడిపిస్తున్నారని నటి జత్వానీ వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జత్వానీ కేసు గాలికి వదిలేశారని సుంకర పద్మశ్రీ, ఐద్వా రమా దేవి వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లను అసభ్య పదాజాలంతో దూషించారని వెంటనే యాక్షన్ తీసుకున్నారని.. మహిళలపై జరిగే అగాయిత్యాల కేసులపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సుగాలి ప్రీతికి న్యాయం చేస్తానని, వేలాది మంది మహిళలు వైసీపీ ప్రభుత్వ పాలనలో అదృశ్యమయ్యారని ఆరోపించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని అడిగారు. జత్వానీపై పెట్టిన అక్రమ కేసులన్నీ ప్రభుత్వం వెంటనే తొలగించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేశారు. కాగా.. గత ప్రభుత్వ హయాంలో నటి జత్వానీ చిత్రహింసలకు గురైన విషయం తెలిసిందే. ఓ పారిశ్రామికవేత్తపై జత్వానీ పెట్టిన కేసును వెనక్కి తీసుకునేందుకు నటిపై ఇబ్రహింపట్నంలో కేసు నమోదు అయ్యింది. దీంతో ముంబై వెళ్లిన ఏపీ పోలీసులు జత్వానీతో పాటు– ఆమె తల్లిదండ్రులను కూడా అరెస్ట్ చేసి విజయవాడకు తీసుకువచ్చారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిపై నటి ఫిర్యాదు చేయగా.. సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్‌ను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

# ఎస్సీ వర్గీకరణకు ఓకే

(మొదటి పేజీ తరువాయి)

నెలల్లోపు నివేదిక ఇవ్వాలని రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజీవ్‌రంజన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించింది. వీటి ప్రకారం రోస్టర్ పాయింట్లను 200గా నిర్ణయించింది. జిల్లాను యూనిట్‌గా చేసుకుని అమలు చేయాలని కొంత మంది మంత్రులు కోరగా, అలా చేస్తే న్యాయపరమైన సమస్యలు వస్తాయని అధికారులు తెలిపినట్లు సమాచారం. 2026లో జనగణన జరిగాక జిల్లాలవారీగా అమలు చేసే అంశాన్ని పరిశీలిద్దామని, ప్రస్తుతానికి నివేదికను ఉన్నది ఉన్నట్టుగా ఆమోదిద్దామని సీఎం చంద్రబాబు చెప్పినట్లు తెలిసింది. ఆదేశించింది. కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా రాష్ట్రంలోని ఆయా వర్గాల నుంచి అభిప్రాయాలను స్వీకరించారు. 13 ఉమ్మడి జిల్లాల్లో ఎస్సీ సంఘాలు, మేధావులు, ఉద్యోగుల నుంచి వినతులు తీసుకున్నారు. ఎస్సీల్లోని అన్ని ఉపకులాల నేతలు, ఉద్యోగ సంఘాలతో చర్చించారు. కొన్నిచోట్ల వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు వినతిపత్రాలు అందించారు. ఎస్సీల్లో ఏయే వర్గాలు ప్రభుత్వ ప్రయోజనాలను సమానంగా పొందలేక పోయాయన్న విషయంపై కమిషన్ దృష్టి సారించింది. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరించి, ఎస్సీ ఉపకులాల జనాభాపై కూడా దృష్టి పెట్టింది. 2024 జనవరిలో అప్పటి వైసీపీ ప్రభుత్వం కులగణన చేపట్టింది. ఆ గణాంకాలను కూడా పరిగణనలోకి తీసుకుంది. ఎస్సీల్లో ఆయా వర్గాలు ప్రభుత్వ రంగంలో అవకాశాలు పొందలేకపోవడంపై దృష్టి పెట్టింది. ఎస్సీల్లో మాదిగలు ప్రభుత్వ ఉద్యోగాల్లో అతి తక్కువ భాగస్వామ్యం కలిగి ఉన్నారని గుర్తించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆయా ఉద్యోగాల్లో ఎస్సీల్లోని ఏ ఉపకులం వారు ఎంతమంది ఉన్నారన్న గణాంకాలు తెలుసుకుంది. గత ఏడాది నవంబరు 7న సచివాలయంలో 23 మంది కూటమి దళిత ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతోపాటు ఎన్నికల హామీపై కూడా వారితో చర్చించారు. జనాభా దామాషా పద్ధతిలో జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని వర్గీకరణ అమలు చేస్తామన్నారు. వర్గీకరణ అమలుపై కమిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యేలకు వివరించారు. అప్పటి నుంచి అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఏకసభ్య కమిషన్‌ను నియమించారు. చంద్రబాబుతో సమావేశానికి ముందే కూటమి దళిత ఎమ్మెల్యేలు సమావేశమై దళితుల సమస్యలను చర్చించారు. టీడీపీ మేనిఫెస్టోలో ఎస్సీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన చేపడతామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో జనాభా ప్రాతిపదికన ఈ రిజర్వేషన్లు వర్తింపజేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ ఏ, బీ, సీ, డీలుగా కాకుండా ఏ, బీ, సీలు వర్గీకరించాలని సూచించారు. గత ప్రభుత్వం కూడా కార్పొరేషన్లను మూడు కులాలకు మాత్రమే ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. మాదిగ, మాల, రెల్లి, ఇతర వర్గాలుగా విభజించాలని కోరారు. ఎస్సీ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో రిజర్వేషన్లను 16 నుంచి 18 శాతానికి పెంచాలని ఎమ్మెల్యేలు కోరారు.

**నివేదికపై అభ్యంతరాలు ఇవీ...**

ఏకసభ్య కమిషన్.. గత వైసీపీ ప్రభుత్వం వలంటీర్ల ద్వారా చేపట్టిన గణనను ప్రాతిపదికగా చేసుకుంది. అయితే, ఆ సర్వే లోపభూయిష్టంగా ఉందన్న ఫిర్యాదులు వచ్చాయి. దీంతో సదరు సర్వేను పునఃసమీక్షించాలని ఎస్సీ మాల సామాజిక వర్గ నేతలు కోరుతున్నారు. గతంలో జరిగిన ప్రభుత్వ ఉద్యోగ నియామక దరఖాస్తుల్లో ఎస్సీ ఉపకులాలను పేర్కొనలేదని, జాబితాల్లోనూ తప్పులున్నాయని చెబుతున్నారు. కొత్తగా పెరిగిన జనాభాను దృష్టిలో ఉంచుకుని కుల గణన చేపట్టాలని, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల సర్వేను పరిగణనలోకి తీసుకోవద్దని కోరుతున్నారు. వైసీపీ హయాం నాటి సర్వే ఆధారంగా నిర్ణయించే వర్గీకరణ.. అన్ని వర్గాలకు న్యాయం చేయదని అంటున్నారు. రాష్ట్రంలో 26 జిల్లాలు ఉంటే కమిషన్ ఉమ్మడి 13 జిల్లాల్లోనే పర్యటించిందని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ ఉపకులాల నివాసిత ప్రాంతాల్లో కమిషన్ పర్యటించలేదని అంటున్నారు. 100 రోజుల్లో నివేదిక అనేది చాలా తక్కువ సమయమని, కేవలం డీఎస్సీలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు హడావుడి చేశారని ఆరోపిస్తున్నారు. జస్టిస్ రామచంద్ర కమిషన్‌ను 1996లో నియమిస్తే.. నివేదిక 1997లో ఇచ్చిందని, జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్‌ను 2006లో నియమిస్తే 2007లో నివేదిక ఇచ్చారని.. ప్రస్తుత అధ్యయనం అతి తక్కువ సమయంలో పూర్తి చేశారని పేర్కొంటున్నారు.దఆయా శాఖలపై అనుభవం లేని రిటైర్డ్ ఐఏఎస్ అధికారిని నియమించడమెందుకని, రిటైర్డ్ జడ్జితో కమిషన్ వేసి ఉంటే బాగుండేదని చెబుతున్నారు.

# 15 చెంపదెబ్బలు కొట్టారు

- డీఆర్ఐ కస్టడీలో ఆహారం కూడా ఇవ్వలేదు
- 40 తెల్లకాగితాలపై సంతకాలు చేయించారు
- సినీ నటి రన్యారావు ఆరోపణ

బెంగళూరు: తాను అమాయకురాలినని, తనను తప్పుడు కేసులో ఇరికించారంటూ సినీనటి రన్యారావు డీఆర్ఐ(డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజన్స్) అధికారులకు లేఖ రాశారు. బంగారం స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన ఆమె ఈనెల 5వ తేదీన చేతితో రాసిన ఐదు పేజీల లేఖను ఆ తర్వాతి రోజు జైలు అధికారుల ద్వారా డీఆర్ఐ అదనపు డీజీకి పంపారు. హర్షవర్ధిని రన్య(33)గా ఆ లేఖలో తనను తాను ఆమె పరిచయం చేసుకున్నారు. తన భర్త జతిన్ హుక్కేరి అని తెలిపారు. ‘విమానంలో నన్ను అదుపులోకి తీసుకున్నారు. వివరణ ఇచ్చే అవకాశం కూడా నాకు కల్పించకుండానే అరెస్టు చేశారు. అదుపులోకి తీసుకునే, కోర్టులో ప్రవేశపెట్టే సమయాల్లో కనీసం 10 నుంచి 15 సార్లు అధికారులు నన్ను చెంపదెబ్బలు కొట్టారు. వారిని నేను గుర్తుపట్టగలను. నా తండ్రి పాత్ర ఏమీ లేకపోయినా.. అధికారులు తయారు చేసిన పత్రాలపై నేను సంతకం చేయకుంటే గనుక నా తండ్రి పేరు, ఆయన ఎవరనేది బహిర్గతం చేస్తామని ఒక అధికారి నన్ను బెదిరించారు. తీవ్ర ఒత్తిడి, భౌతిక దాడి నేపథ్యంలో టైప్ చేసిన 50%-%60 పేజీలతోపాటు సుమారు 40 తెల్ల కాగితాలపైనా సంతకాలు చేశాను. డీఆర్ఐ కస్టడీలో నన్ను సరిగా నిద్ర పోనీయలేదు. ఆహారం కూడా ఇవ్వలేదు. అధికారులు ప్రకటించినట్టు మహజర్ తీసుకోలేదు. నన్ను సోదా చేయనూ లేదు. ఏమీ స్వాధీనమూ చేసుకోలేదు. కొందరు ఢిల్లీ అధికారులు ఇతర ప్రయాణికులను కాపాడేందుకు నన్ను ఇరికించాలనుకొంటున్నారు. నన్ను అదుపులోకి తీసుకున్నప్పటి నుంచి కోర్టులో ప్రవేశపట్టే వరకు రికార్డు చేసిన ఏ వాంగ్మూలంపైనా ఆధారపడొద్దని అభ్యర్థిస్తున్నాను’ అని ఆ లేఖలో రన్యారావు పేర్కొన్నారు. లేఖపై తన సంతకం వద్ద రిమాండ్ ఖైదీ నంబరు 2198/25ను కూడా రన్యారావు రాశారు.

# ఖలిస్తానీ శక్తుల భరతం పట్టండి

ఢిల్లీలో సమావేశమయ్యారు. భారత్–న్యూజిలాండ్ సంబంధాలపై విస్తృతంగా చర్చించారు. 2019లో న్యూజిలాండ్‌లోని క్రైస్ట్‌చర్చ్ నగరంలో జరిగిన ఉగ్రవాద దాడులు, 2008 నవంబర్ 26న ముంబైలో జరిగిన ఉగ్రవాద దాడులకు సారూప్యం ఉందని మోదీ గుర్తుచేశారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నాసరే వ్యతిరేకించాల్సిందేనని తేల్చిచెప్పారు. ఉగ్రవాద దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, రాడికల్ శక్తులపై పోరాడే విషయంలో భారత్, న్యూజిలాండ్ మధ్య సహకారం కొనసాగుతుందని స్పష్టంచేశారు.

రక్షణ పరిశ్రమ రంగంలో సహకారానికి రోడ్‌మ్యాప్

భారత్, న్యూజిలాండ్ మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ)పై చర్చలు ప్రారంభం కావడాన్ని మోదీ, లక్సన్ స్వాగతించారు. ఈ ఏడాది ఆఖరు నాటికి ఈ ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. అలాగే భారత్, న్యూజిలాండ్ మధ్య నేరుగా విమానాలు నడిపేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలపై చర్చించారు.

# వలంటీర్లు అప్పుడెలా గుర్తొచ్చారు?

(మొదటి పేజీ తరువాయి)

మండలిలో చర్చకు వచ్చింది. సంబంధిత మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలో వలంటీర్లు ఎవరూ లేరని, ఈ నేపథ్యంలో వేతనాల పెంపు అంశమే ఉత్పన్నం కాదన్నారు. మంత్రి సమాధానంపై ప్రతిపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

**వరదల్లో వారిని ఎలా వినియోగించుకున్నారు?**

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ రమేశ్‌యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వలంటీర్లే లేకపోతే విజయవాడ వరదల్లో వారి సేవలను ప్రభుత్వం ఎందుకు వినియోగించుకుందని నిలదీశారు. వరదల సమయంలో ప్రభుత్వం జారీ చేసిన మెమో నంబర్, తేదీలతో సహా సభలో చదివి వినిపించారు. వరద సహాయ చర్యల్లో పాల్గొనకపోతే వలంటీర్లపై మీద చర్యలు తీసుకుంటామని కూడా ప్రభుత్వం హెచ్చరించిందని గుర్తు చేశారు. వలంటీర్లతో అవసరం తీరాక ఆ వ్యవస్థే లేదని చెప్పడం సమంజసం కాదన్నారు. ‘గత ప్రభుత్వంలో వలంటీర్లకు ఇచ్చిన రూ.5 వేలు సరిపోదు.. మేం వస్తే రూ.10 వేలు చెల్లిస్తాం’ అని టీడీపీ నాయకులు ప్రచారం చేశారన్నారు. పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని, వీరికి నెలకు రూ.10 వేలకు వేతనం పెంచుతామని ప్రస్తుత సీఎం, మంత్రులు హామీలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. సేవాభావంతో ముందుకు వచ్చి ప్రజల మన్ననలు పొందిన వలంటీర్లను ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ.. ప్రభుత్వం తలచుకుంటే వలంటీర్లను రెన్యూవల్ చేయడం పెద్ద సమస్య కాదన్నారు. వలంటీర్లకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం మంత్రి డోలా మాట్లాడుతూ.. వలంటీర్ వ్యవస్థ మనుగడలో ఉందనే భ్రమలో తాము విజయవాడ వరదల్లో వారి సేవలు వినియోగించుకోవడానికి ఉత్తర్వులు ఇచ్చామన్నారు. మనుగడలో లేని వారిని ఎలా కొనసాగించాలని ప్రశ్నించారు.

‘మా ప్రభుత్వం వస్తేనే వలంటీర్ల వేతనాలు రూ.10 వేలకు పెంచుతాం. వేతనం పెరిగిన వెంటనే నాకు పూతరేకులు, స్వీట్ బాక్స్, జున్ను ఇవ్వాలి’ అని వలంటీర్లకు చెబుతూ ఎన్నికల ముందు ప్రస్తుత మంత్రి ఒకరు ప్రచారం చేశారని రమేశ్‌యాదవ్ గుర్తు చేశారు. వేతనాలు పెంచితే మంత్రికి పూతరేకులు, జున్ను ఇద్దామని వలంటీర్లు అందరూ రెడీగా ఉన్నారన్నారు. దీంతో వెంటనే సభలోని వారంతా మంత్రి నిమ్మల రామానాయుడు వైపు చూశారు. ఈ క్రమంలో ఆయన పేపర్‌లో ఏదో చదువుతున్నట్టు తల దించుకుని ముసిముసి నవ్వులు నవ్వుకున్నారు.

# అపాయింట్‌మెంట్ ఇవ్వండి

పక్షాలు ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చాయి. బిల్లులు ఆమోదం పొందాయి. ఈ చర్చ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్రం సహకారం కోరాలని రాజకీయ పక్షాలు సూచించాయి. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీల తరఫున మిమ్మల్ని కలసి మీ సహకారాన్ని అభ్యర్థిస్తున్నాం. సానుకూలంగా స్పందించి అపాయింట్‌మెంట్ ఇవ్వగలరు”అని ఆ లేఖలో సీఎం కోరారు.

**చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టండి**

రైల్వేశాఖ ఇటీవల ప్రారంభించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కోరుతూ రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్‌కు సీఎం సోమవారం రాత్రి లేఖ రాశారు. చర్లపల్లి టెర్మినల్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ లాజిస్టిక్ హబ్‌గా మరో కేంద్రం ఏర్పాటు కావడం సంతోషకరమని చెప్పారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు పేరును ఈ టెర్మినల్‌కు పెట్టడం సముచితమని పేర్కొన్నారు.

# పదేళ్లలో రూ.16.35 లక్షల కోట్లు

ప్రకారం బ్యాంకులు మొండి పద్దులను రైటాఫ్ చేస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి రైటాఫల వల్ల రుణగ్రహీతల రుణాలు మాఫీ కావు కాబట్టి వారికి ప్రయోజనం కలగదని తెలిపారు. బ్యాంకులు వాటికి అందుబాటులో ఉన్న వివిధ రికవరీ యంత్రాంగాల ద్వారా రుణగ్రహీతలపై రికవరీ చర్యలు చేపడతాయని చెప్పారు. సివిల్ కోర్టులు లేదా డెట్ రికవరీ ట్రైబ్యునళ్లు వంటి వాటిలో దావా వేయడంతోపాటు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవడం, నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌లో కేసులను దాఖలు చేయడం వంటివి చేస్తాయన్నారు. ఆర్బీఐ గణాంకాల ప్రకారం.. 2024 డిసెంబరు 31 వరకు షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు ఎన్‌పీఏలుగా వ ర్గీకరించిన 20 ప్రత్యేక రుణగ్రహీత కంపెనీలున్నాయని, వాటిలో ప్రతి ఒక్కటి రూ.1,000 కోట్లు అంతకుమించి బకాయిలు చెల్లించాల్సి ఉందని చెప్పారు. ఈ ఖాతాల మొత్తం బకాయిలు రూ.61,027 కోట్లుగా ఉన్నట్టు తెలిపారు. రుణగ్రహీతలు బకాయి పడిన మొత్తాన్ని రికవరీ చేయడానికి బ్యాంకులు కాల్స్ చేయడంతోపాటు ఈమెయిల్స్/లేఖలు పంపుతాయని పేర్కొన్నారు. డిఫాల్ట్ మొత్తాన్ని బట్టి కార్పొరేట్ రుణగ్రహీతల విషయంలో కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియను ప్రారంభించడానికి గాను బ్యాంకులు నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌ను ఆశ్రయించవచ్చని తెలిపారు. రుణ ఖాతాను ఎన్‌పీఏగా వర్గీకరించిన సందర్భంలో తమ బ్యాంకు బోర్డు ఆమోదం తెలిపిన విధానం ప్రకారం బ్యాంకులు రికవరీ చర్యలకు ఉపక్రమిస్తాయని చెప్పారు. కాగా ఎనిమిదో వేతన సంఘం (సీపీసీ) ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మరో ప్రశ్నకు సమాధానంగా నిర్మలా సీతారామన్ తెలిపారు.

ఖలిస్తానీ శక్తుల భరతం పట్టండి

ఢిల్లీలో సమావేశమయ్యారు. భారత్–న్యూజిలాండ్ సంబంధాలపై విస్తృతంగా చర్చించారు. 2019లో న్యూజిలాండ్‌లోని క్రైస్ట్‌చర్చ్ నగరంలో జరిగిన ఉగ్రవాద దాడులు, 2008 నవంబర్ 26న ముంబైలో జరిగిన ఉగ్రవాద దాడులకు సారూప్యం ఉందని మోదీ గుర్తుచేశారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నాసరే వ్యతిరేకించాల్సిందేనని తేల్చిచెప్పారు. ఉగ్రవాద దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, రాడికల్ శక్తులపై పోరాడే విషయంలో భారత్, న్యూజిలాండ్ మధ్య సహకారం కొనసాగుతుందని స్పష్టంచేశారు. భారత్, న్యూజిలాండ్ మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ)పై చర్చలు ప్రారంభం కావడాన్ని మోదీ, లక్సన్ స్వాగతించారు. ఈ ఏడాది ఆఖరు నాటికి ఈ ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. అలాగే భారత్, న్యూజిలాండ్ మధ్య నేరుగా విమానాలు నడిపేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలపై చర్చించారు.

3
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
మంగళవారం 18-3-2025




## గుడ్లూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం

కందుకూరు అస్త్రం ప్రతినిధి : గుడ్లూరుమండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఏర్పాటయింది సోమవారం గుడ్లూరు మండలంలోని పాస్టర్ కృపారావు మందిరంలో నూతనంగా అనేకమంది సభ్యుల సమక్షంలో.ఈ కమిటీ ఎంపిక చేయడమైనది ప్రెసిడెంట్ జి దేవరాజు, వైస్ ప్రెసిడెంట్, జి ఇమ్మానుయేలు,సెక్రటరీ ఆర్ రూబేను, జాయింట్ సెక్రటరీ,జి కృపారావు ట్రెజరర్, టీ ప్రభాకర్ రావు అడ్వైజర్ వై దేవకుమార్ లను ఎన్నుకొన్నారు. పాస్టర్ దేవకుమార్ చక్కటి సందేశాన్ని అందించి మండల స్థాయిలో ఏర్పడిన ఈ కమిటీ రానున్న రోజుల్లో నియోజకవర్గ స్థాయిలో ఎన్నో కార్యక్రమాలు విసతృతంగా నిర్వహించాలని ఉపదేశమందించారు. ఈ కార్యక్రమంలో టి హేమలత జి నిర్మల మరియు గుడ్లూరు మండల స్థాయి పాస్టర్స్ పాల్గొన్నారు.

## మార్చి 18న విద్యుత్ డిఈ కార్యాలయం వద్ద నిరసన



కందుకూరు అస్త్రం ప్రతినిధి : ఈనెల 18న మంగళవారం కందుకూరు పట్టణంలోని విద్యుత్ డిఈ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఏఐటీయూసీ అనుబంధ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. స్థానిక కోటారెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు తీసుకువచ్చి మాకు ఉపాధి లేకుండా చేస్తుందని వారు తెలిపారు. రీడర్స్ గా ఇంతకాలం సేవ చేసిన మాకు సంబంధిత విద్యుత్ కార్యాలయంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని లేనియెడల మా పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మా సమస్యల పై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాము పలుమార్లు మా న్యాయమైన కోరికను తీర్చటంలో ప్రభుత్వం వెనకంజ వేయటం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. ఏప్రిల్ 1న విజయవాడలో సమ్మెబాట పడుతున్నామని అప్పటివరకు విడతల వారీగా మా ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేము కోరిన న్యాయమైన డిమాండ్లను పునరాలోచించి పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనందమోహన్, ఏఐటీయూసీ అనుబంధ ఏపీ విద్యుత్ మీటర్స్ రీడర్స్ యూనియన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాల్యాద్రి, కందుకూరు పట్టణ కోశాధికారి జే రాము, రీడర్స్ యూనియన్ సభ్యులు ఏ.నరేష్, డి. సురేష్ లు పాల్గొన్నారు.

## కనిగిరి నియోజకవర్గ ఆలయాల గ్రూప్ ఇన్చార్జిగా ఈఓ గిరిరాజు నరసింహబాబు

చంద్రశేఖరపురం అస్త్ర మార్చి 17: కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశముల మేరకు మరియు దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారము కనిగిరి గ్రూపు దేవస్థానములకు ఇన్చార్జిగా శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు నియమించారు ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ద్వారా ఇన్చార్జిగా ఉత్తర్వుల కాఫీ తీసుకున్నారు



# వైద్యశాలల అభివృద్ధికి సహకరించాలి

## అసెంబ్లీలో మరోసారి కనిగిరి సమస్యలపై గళం విప్పిన ఎమ్మెల్యే ముక్కు



కనిగిరి: అస్త్రం ప్రతినిధి: కనిగిరి ప్రాంత సమస్యల సాధనే లక్ష్యంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అసెంబ్లీలో మరోసారి గళం విప్పారు. కనిగిరి మార్చురీ శిథిలావస్థకు చేరడంతో తొలగించడంతో పోస్టుమార్టం చేసేందుకు ఇబ్బందికరంగా మారిందని. ప్రస్తుతం పోస్ట్ మార్టం చేయడానికి కూడా అంటే పేషెంట్ మరణిస్తే ఈ పి.హెచ్.సి లోనే పోస్టుమార్టం చేస్తున్నారన్నారు. అక్కడ కూడా మార్చురీ సక్రమంగా లేకపోవడం వల్ల ఆ బాడీని తరలించాలంటే10 నుంచి 20,000 ఖర్చు అయ్యే పరిస్థితి ఉందని. గత ప్రభుత్వంలో విలేజ్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటు చేసి ఉన్నారని. ఆ విలేజ్ హెల్త్ క్లినిక్స్ ను గత ప్రభుత్వం ఆర్బాటంగా అన్ని చోట్ల పెట్టారు గాని విద్యుత్ కనెక్షన్స్ గురుంచి పట్టించుకోలేదని. అక్కడ ఆయాలను కూడా నియమించలేదని. విలేజ్ హెల్త్ క్లినిక్స్ కు డాక్టర్స్ వెళ్తే అక్కడ డ్రెస్సింగ్ చేసిన తర్వాత క్లీన్చేసే మెటీరియల్ కూడా లేని పరిస్థితి ఉందని.అంటే ఆ క్లీన్ చేసే పరిస్థితి కూడా అక్కడ డాక్టర్ చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కాబట్టి ఆ విలేజ్ హెల్త్ క్లినిక్స్ లో ఆయాలను ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. అంతేకాకుండా ఫార్మసీ షార్టేజ్ ఉండడం వల్ల కొన్ని ఈ పి.హెచ్.సి లలో, విలేజ్ హెల్త్ క్లినిక్ లో వైద్యం అందించేందుకు సమస్యగా ఉందని. ఇటీవల కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో దాతల సహకారంతో అభివృద్ధి చేశాము కానీ డాక్టర్స్ కొరత ఉంది. గతంలో ఈ హాస్పిటల్ లో నెలకి 100 నుంచి200 సర్జరీలు జరిగేవి. అలాంటి ఈ ఆస్పత్రిలోలో సిజేరియన్స్ చేసేందుకు మత్తు డాక్టర్ కూడా అందుబాటులో లేరు. మత్తు డాక్టర్ ని ఇవ్వగలిగితే సిజేరియన్స్ చేసే అవకాశం ఉంటుందని, మరొక హాస్పిటల్ నుంచి మత్తు డాక్టర్ ను తీసుకువచ్చి దాతల సహకారంతో సిజేరియన్స్ చేయడం ప్రారంభించాం. కానీ గతంలో మాదిరిగా సిజేరియన్స్ జరగాలి అంటే వీలైనంత త్వరగా మత్తు డాక్టర్ తో పాటు ఇంకా అవసరమైన డాక్టర్స్ ను ఇక్కడకు బదిలీ చేసి పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి తోడ్పాటు అందించాలని కోరారు.



## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేసిన అల్పాహార విందులో ఎంపీ వేమిరెడ్డి



కందుకూరు అస్త్రం ప్రతినిధి: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన అల్పాహార విందులో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్లో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, హర్యానా, ఉత్తరప్రదేశ్ కు చెందిన పార్లమెంటు సభ్యులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లోక్సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు రాజ్నాథ్ సింగ్, జగత్ ప్రకాష్ నడ్డా, రామ్మోహన్ నాయుడు, ఇతర ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీనారాయణస్వామి వారి ఆలయం ఆదాయం రూ. 1,31,612/-



చంద్రశేఖరపురం అస్త్రం మార్చి 17: మండల పరిధిలోని మిట్టపాలెం లో వెలిసియున్న శ్రీ నారాయణ స్వామి దేవస్థానము నకు ఆదివారం భక్తులు నుండి వివిధ రూపాల ద్వారా రూ.1,31,612/- ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.56,790/-, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.22,830/- , శాశ్వత అన్నదానం విరాళముల ద్వారా ఆదాయం రూ.42,992/- శ్రీ స్వామి వారికి శ్రీపాదాకానుకగా చెల్లించిన ఆదాయం రూ.9,000/- రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు శాశ్వత అన్నదానమునకు విరాళంను చంద్రశేఖరపురం మండలం దర్శి గుంటపేట వాస్తవ్యులు మితెకేల ఆదినారాయణ, కుమారి 10,116 రూపాయలు అందజేసినట్లు తెలిపారు

## బంగారు బాల్యం పై మండల స్థాయి అధికారుల సమావేశం

పామూరు అస్త్రం మార్చి 17 బంగారు బాల్యం పై ఎంపీడీవో బ్రహ్మయ్య అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టాస్క్ ఫోర్సు కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. కలెక్టర్ తమీ%శీ% అన్సారియా ఆదేశాల బంగారు బాల్యం పై మండల స్థాయి అధికారులు స్వచ్ఛంద సంస్థలు మండల స్థాయి సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో బాల కార్మిక వ్యవస్థ పై, బాల్య వివాహాలు పై , బాలల అక్రమ రవాణా పై , విద్యార్థులు డ్రాప్ అవుట్స్ లను గుర్తించే వారిని పాఠశాలలో చేర్పించడం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించడం, వెట్టి చాకిరి నిర్మూలన,%శీ% నుండి 6 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఆధార్ అప్డేట్ నిర్వహించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించి తీర్మానించడం జరిగింది.ఈ సమావేశం లో ఎంపిపి గంగసాని లక్ష్మీ,తహసిల్దార్ కేవీ రామారావు , ఐ సి డి ఎస్ సూపర్వైజర్ గోళ్ళ. పద్మజ , ఏపీఎం జి విద్యాసాగర్ , స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, పోలీస్ కానిస్టేబుల్, హెల్త్ డిపార్ట్మెంట్,అంగన్వాడి కార్యకర్త అమల, మండల సమైక్య అధ్యక్షురాలు ఓ సుబ్బమ్మ తదితరులు హాజరైనారు హాజరైనారు.



సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
4
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం 18-3-2025

# జీడీ పిక్కలకు మద్దతు ధర ఇవ్వాలని గిరిజనులు ఆందోళన



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : కేజీ జీడీ పిక్కలకు రూ.200 మద్దతు ధర ఇవ్వాలని, ఆర్.బి.కె.ల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తు సోమవారం గిరిజన సంఘం అద్వర్యంలో మండలంలోని చింతలపూడి సచివాలయం ఎదుట గిరిజనులు దర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం సచివాలయం అగ్రికల్చర్ ఆఫీసర్ కు వినతిపత్రం సమర్పించారు వీరిని ఉద్దేశించి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.టి దోర మాట్లాతూ జీడి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వరి, చెరకు, పత్తి పంటలకు మద్దతు ధర ప్రక టిస్తుందని, జీడి పంటకు మాత్రం ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం లేదన్నారు. ప్రస్తుతం 80 కేజీల జీడి పిక్కల బస్తాకు వ్యాపారులు రూ. 8 వేల మాత్రమే చెల్లిస్తున్నారని దీంతో జీడి రైతులు వ్యాపారుల చేతిలో దోపిడీకి గురి అవుతున్నారని అన్నారు. జీడిపప్పు బస్తా 80 కేజీల పిక్కలకు 22 కేజీలు పప్పు వస్తుందని తెలిపారు. మరో 3 కేజీలు ముక్కలు,తొక్కలు ఒక బస్తాకు 50 కేజీలు వస్తాయని. దీని ప్రకారం ప్రస్తుత మార్కెట్లో ధరల ప్రకారం సుమారు బస్తాకు రూ.19 వేల 400 ఆదాయం వ్యాపారులకు వస్తుందన్నారు. తక్షణమే ప్రభుత్వం జీడి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె.ఈశ్వరావు, మూలగుమ్మి ఎర్రునాయుడుతో పాటు గిరిజన రైతులు పాల్గొన్నారు.




## చేయవలసి అభివృద్ధిపై ప్రణాళిక తప్పనిసరి

### ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : గ్రామాల అభివృద్ధికి భవి ష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేయడానికి ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బ్లాకు పంచాయతీల అభివృద్ధికి భవిష్యత్ ప్రణాళికపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఎంపీడీఓ సువర్ణరాజు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ మేరకు అన్ని శాఖల అధికారులు , ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సంబందిత అధికారులు గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు గూర్చి వివరించారు. ఏఏ అవసరాలు ఉన్నాయో ముందుగా సూచించాలన్నారు. భవిష్యత్లో వాటి అభివృద్ధి చేయవలసిన ప్రణాళిక ముందుగా తయారు చేసుకోవాలన్నారు. దీనికిప్రజాప్రతి నిధులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగాభవాని, ఏఓ లక్ష్మీనారాయణ. ఏఈఈలు తేజ, కర్రి శంకరరావు,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## వాగును కప్పి అక్రమ షాపు నిర్మాణంపై రైతులు ఆందోళన



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలోని ముషిడిపల్లి సమీపంలో దుబిరెడ్డి బందకు నీరు సరఫరా అయ్యే వాగును కప్పి అక్రమంగా షాపు నిర్మాణం చేపట్టారని వీటిని వెంటనే తొలగించాలని రైతులు షాపు ముందు నిరసన తెలిపారు. సోమవారం అక్రమంగా కట్టిన షాపు ముందు నినాదాలు చేశారు. సర్వే నెంబరు 589,580-2లపై దుబిరెడ్డి బందకు వాగు నీరుపారే రెండు కల్వర్టులను మూసి వేసి షాపు నిర్మాణం చేపట్టి ఆషాపును బ్రాందీ షాపుకు అద్దెకు ఇచ్చినట్లు బోర్డులు పెట్టడం తో రైతులు ధర్నాకు దిగారు. ఈసందర్భంగా వేపాడ మాజీ ఎంపీపీ వేచలపు చినరామునాయుడు మాట్లాడుతూ, 2008 నుంచి తగాదాలో ఉన్న ప్రభుత్వ భూమికి అధికారులు పాసుపుస్తకాలు ఇచ్చారని చిన గుడిపాల, రాజచెరువులకు, కొత్త చెరువు, ఇన్లో,ఔట్లను పూర్తిగా మూసివేశారు. దుబిరెడ్డి బంద చెరువుకు గెడ్డ, వాగు అదే వ్యవసాయం ఉత్పత్తులను తీసుకు వెళ్లడానికి రహదారి ఉండేదని వీటన్నింటిని కనిపించకుండా కప్పేస్తారని ఇది అంతం కాదు ఆరంభమని ఆయన హెచ్చరించారు. ఆక్రమణలు తొలగించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న రామునాయుడుతో పాటు, బోజంకి. సూర్యనారాయణ, చిరికి వెంకటరమణ. బోజంకి అచ్చుతరామయ్య, వేచలపు సింహాద్రప్పుడు తదితరులు పాల్గొన్నారు. వ్యవహరించారు.

## ఎమ్మెల్యే బండారుకు రుణపడి ఉంటాం

### రోడ్డు నిర్మాణంపై వీరభద్ర పేట గిరిజనులు హర్షం



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలోని చింతలపూడి పంచాయతీ శివారు వీరభద్ర పేట గిరిజన గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం పట్ల ఆ ప్రాంత గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. ఆ గ్రామ ప్రజలకు రోడ్డు సదుపాయం లేక అనేక అవస్థలు పడిన విషయం విదితమే. వీరి బాధలను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి 84 లక్షలు మంజూరు చేయించి, పనులు ప్రారంభించడంతో ఆ ప్రాంత గిరిజనులు, కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తికి, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. వీరభద్రపేట గిరిజన గ్రామానికి రోడ్డు కోసం ఎంతగానో కృషి చేసిన మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావుకి,అలాగే మా గిరిజన గ్రామానికి రోడ్డు కోసం పోరాటం చేసిన సిపిఎం పార్టీ వెంకన్నకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. చింతలపూడి పంచాయతీ వీరభద్రపేట గిరిజన గ్రామ ప్రజలు, మహిళలు, టిడిపి నాయకులు తామర్ల బుచ్చిబాబు, జంపా కృష్ణ, ఆగరి బంగారు బాబు, గమ్మెల లక్ష్మణరావులు మాట్లాడుతూ మా గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి రుణపడి ఉంటామన్నారు.

# రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాల

### మండల వ్యవసాయ అధికారిని కాంతమ్మ



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ క్రింద రైతులకు రాయితీపై దేవరాపల్లి మండలానికి 74 రకాల వ్యవసాయ పరికరాలు కేటాయించడం జరిగిందని మండల వ్యవసాయాధికారిణి ఎల్. వై కాంతమ్మ తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని ఆమె సోమవారం ఒక ప్రకటనలో కోరారు. రాయితీపై యంత్రా పరికరాలు వివరాలు ఇలా ఉన్నాయి. ఒక బ్యాటిరి స్ప్రేయర్ యంత్రానికి సబ్సిడీ - 1000 రూపాయలు, పవర్ ఆపరేటడ్ స్ప్రేయర్ యంత్రానికి సబ్సిడీ 8 వేలు రోటావేటర్ యంత్రంనకు సబ్సిడీ - 46 వేల రూపాయలు, పవర్ వీడర్ యంత్రంనకు సబ్సిడీ - 35 వేలు, బ్రష్ కట్టర్ యంత్రంనకు సబ్సిడీ - 36 వేలు, పవర్ టిల్లర్ యంత్రంనకు సబ్సిడీ - 1 లక్ష, ట్రాక్టర్ కి సంబంధించిన దుక్కు సెట్లు, దమ్ము సెట్లు మిగతా పరికరాలు తీసుకోవాలని అనుకుంటే తప్పనిసరిగా ట్రాక్టర్ ఉండాలన్నారు., ఆర్ సి బుక్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి. రైతులు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ లో తీసుకోదలిసిన వారు ఈ క్రింది తెలిపిన అర్హతలు కలిగి ఉండాలన్నారు. వ్యవసాయ భూమి కలిగి ఉండడమే కాకుండా భూమిని సాగు చేసే వారై ఉండాలి. చిన్న, సన్న కారు రైతు అయితే 5 ఎకరాల లోపు భూమిని కలిగి ఉండాలి, గత 5 సంవత్సర కాలంలో ఎటువంటి వ్యవసాయ పరికరాలు ప్రభుత్వ సబ్సిడీ లో తీసుకొని ఉండకూడదు, పట్టా పాస్ పుస్తకం లేదా 1బి కలిగి ఉండాలి,ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా భూమి కలిగిన రైతులు అర్హులు కుటుంబంలో ఒకరికి మాత్రమే పరికరం ఇవ్వ బడుతుంది, ఒక రైతుకు ఒక పరికరం మాత్రమే ఇవ్వబడుతుందని మండల వ్యవసాయ అధికారి ఎల్. వై కాంతమ్మ వివరించారు.

## బాలల హక్కుల సంరక్షణ కమిటీ రాష్ట్ర ఇన్చార్జిగా యర్రా యుగంధ కుమార్



కొయ్యూరు అస్త్రం ప్రతినిధి: అల్లూరి జిల్లా పాడేరునియోజకవర్గం కొయ్యురు బాలల హక్కుల సంరక్షణ కమిటీ ఇన్చార్జిగా తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కి చెందిన యర్రా యుగంధర్ కుమార్ బాధ్యతలు చేపట్టినట్టు అల్లూరి జిల్లా బాలల హక్కుల కన్వీనర్ రిమల గంగాధర్ తెలిపారు. బాలల హక్కుల చట్టం రాష్ట్ర కమిటీ కన్వీనర్ బూరుగుపల్లి దామోదర్, రాష్ట్ర కో కన్వీనర్, కాంగు శుభ ఆధ్వర్యంలో యుగంధ కుమార్ కు పదవిని అప్పగించా మన్నారు. ఈ సందర్భంగా యుగాంధ కుమార్ మాట్లాడుతూ గిరిజనుల విద్యార్థులకు, ఎల్లవేళల అందుబాటులో ఉంటానని, గిరిజన వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, యుగంధ కుమార్ తెలిపారు.

## అల్లూరి బాపినీడు 115వ జయంతి వేడుకలు



కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : కులం మతం జాతి వర్గం బేధాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ విద్యా ప్రదాతగా ఆపద్బాంధవుడుగా ప్రజలందరి మన్ననలను పొందిన మహనీయుడు స్వర్గీయ అల్లూరి బాపినీడు అని కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిమి హరిచరణ్ అన్నారు. స్వర్గీయ అల్లూరి బాపినీడు 115వ జయంతి సందర్భంగా కొవ్వూరు పట్టణంలోని మెయిన్ రోడ్డు పుంతలో ముసలమ్మ గుడి వద్ద ఉన్నటువంటి అల్లూరి బాపునీడు విగ్రహం వద్ద సోమవారం అవంతి ఫీడ్స్, ఆఫ్ ఫ్యాక్టరీస్ ఏబీఎన్ కాలేజ్ సిబ్బంది పట్టణ ప్రముఖులు కలిసి అల్లూరి బాపినీడు 115 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు బాపినీడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు మాట్లాడుతూ ఆనాటి కాలంలో కొవ్వూరు నియోజకవర్గం కు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అల్లూరి బాపినీడు అన్నారు. ఎమ్మెల్యేగా జిల్లా పరిషత్ చైర్మన్ గా విశిష్ట సేవలను అందించారని, ఎందరో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కుటుంబాలలో వెలుగులు నింపిన మహనీయుడన్నారు. వారి ఆశయాలను వారి మనుమడు అల్లూరి ఇంద్ర కుమార్ అందిపుచ్చుకొని ప్రజాసేవయే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పరిమి హరి చరణ్,అనపర్తి గోపాలకృష్ణ, ఎస్ మొహంతి, జి ఎం వై.రామచంద్రం, ఎ.జి.ఎం. వి. అమ్మిరాజ్ చౌదరి, సీనియర్ మేనేజర్ - హెచ్.ఆర్. యలమటి కృష్ణారావు, పర్చేజ్ మేనేజర్ ఎం. రామ్మోహనరావు కళాశాలప్రిన్సిపాల్ సి.హెచ్. చలపతిరావు, కెమిస్ట్రీ హెచ్ ఓ డివై. రమేష్, వైస్ ప్రిన్సిపాల్ అవంతి ఫీడ్స్ స్టాఫ్ ఏబీఎన్ కాలేజ్ బోధనా సిబ్బంది పాల్గొన్నారు



## మొదటిరోజు ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు: ఎంఈఓ రాంబాబు

కొయ్యూరు అస్త్రం ప్రతినిధి : కొయ్యూరు మండలంలో పదవ తరగతి మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. గురుకుల పాఠశాలలో 240 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు.జిపిటీడబ్ల్యూఏ బాయ్స్ వన్ లో 204 మంది విద్యార్థులు హాజరు కాగా, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 187 మంది విద్యార్థులకు గాను ఒకరు గైర్హాజరు అయ్యారు. మొదటి రోజు పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఫ్లేయింగ్స్ స్క్వాడ్ మూడు పరీక్ష కేంద్రాలలో మంచినీటి సౌకర్యం, ప్రథమ చికిత్సకు వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని చెప్పారు.

## గిరిజనులు పై భౌతికంగా దాడికి పాల్పడిన వారి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### ఐక్య ఆదివాసి గిరిజన సంఘాలు




పాచిపెంట అస్త్రం ప్రతినిధి : పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం, తోణాం పంచాయతీ, మద్దెన వలస గ్రామంలో ఎస్టీ జాతాపు కులమునకు చెందిన కునేటి లక్ష్మణ్ ఆయన భార్య ఝాన్సి లపై తమ ఇంటి వద్దకు వెళ్లి అగ్ర కులస్తులైన విరాళ్ళ నాగేశ్వర రావు, విరాళ్ల మోహన రావు, ఓరుగంటి మస్తాను రావు, ఓరుగంటి కొండల రావు, సిహెచ్ శ్రీనివాసరావు, ఓరుగంటి నాయుడు, ఓరుగంటి రత్తయ్య వారు కుటుంబ సభ్యులతో భౌతికంగా దాడికి పాల్పడ్డారని వారి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ పీ కి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుకు స్పందించిన ఎస్పీ తక్షణమే వారిపై కేసు నమోదు చేయాలని సంబందించిన అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ గౌరవాధ్యక్షులు నిమ్మక జయరాజు, కొండ గొర్రె ఉదయ్ కుమార్, అన్నారావు చంద్రశేఖర్,రామకృష్ణ,సీతారాం, పుష్పారావు, సిహెచ్ బింగు,మండల గిరిధర్ రావు, కోలక గౌరమ్మ పల్లా సురేష్ పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం

అస్త్రం

T/AP/2024/0304/1072/41

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

విశాఖపట్నం | అనకాపల్లి

అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం 18-3-2025



# మెలియాపుట్టి కేంద్రంగా ఐ టి డి ఏ ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలి



విజయవాడ అస్త్రం న్యూస్ డస్క్: మెలియా పుట్టి కేంద్రంగా ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలంటూ విజయవాడలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ధర్నా నిర్వహించారు.బోయ వాల్మీకులను, శ్రీకాకుళం జిల్లా వడ్డీ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చరాదు ఉపాధ్యక్షులు వాబ.యోగి అన్నారు.ధర్నాకు సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ అధికార ప్రతినిధి పి.ప్రసాద్ సంఘీభావం తెలిపారు.మెలియాపుట్టి కేంద్రంగా ఐటిడిఏ ఏర్పాటు అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబయోగి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ రైల్వే స్టేషన్ దగ్గర నుండి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చౌక్ వద్ద ధర్నా చేశారు.ఈధర్నాను ఉద్దేశించి వాబ.యోగి మాట్లాడుతూ శ్రీకాకుళ సాయుధ గిరిజన రైతాంగ పోరాటం తర్వాత దేశవ్యాప్తంగా ఆదివాసీలకు ఐటిడీఏలు వచ్చాయి అయితే శ్రీకాకుళం జిల్లాకు ఐటిడిఏ లేకపోవడం బాధాకరమైనదని ఆయన ఆవేదన చెందారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జిల్లాల విభజన సమయంలో ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోలేదని ఇప్పుడున్న శ్రీకాకుళం జిల్లా ఎనిమిది నియోజకవర్గాలతో ఏర్పడ్డది 16 మండలాల్లో ఆదివాసీలు సుమారు రెండు లక్షలు ఉన్నారు.ఐదు సబ్ ప్లాన్ మండలాలు ఉన్నాయి.ఒక్కటంటే ఒక్క గ్రామం 5వ షెడ్యూల్లో లేకపోవడం విచారకరమని అన్నారు.తక్షణమే మెలియాపుట్టి కేంద్రంగా ఐటిడిఏ ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం చేసి ఆదివాసి గ్రామాలను ఐదువ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.అలాగే శ్రీకాకుళం జిల్లాలో బెంతు ఓరియాలు లేరని గతంలో తప్పుడు ఎస్టి కులధ్రువీకరణ పొంది బెంతు ఒరియాలుగా చెప్పుకుంటున్న వారంతా కూడా బీసీఏ కులానికి చెందిన వారిని గతంలో గిరిజన సంస్కృతిక సాంప్రదాయాల ఆచార వ్యవహారాల అధ్యయన కమిటీ అధ్యయనం చేసే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు.ఆదివాసీలకు రూల్ ఆఫ్ రోస్టర్ ఆరు శాంతం ఉంటే అందులో కూడా దొంగ సర్టిఫికేట్లతో నాలుగు శాతం గిరిజనేతరలు ఉద్యోగాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఆదివాసి సమస్యలపై ప్రశ్నించడానికి ఆదివాసిలకు శ్రీకాకుళం జిల్లాలో ఒకఎస్టి నియోజకవర్గ కూడా లేకపోవడం అన్యాయం అన్నారు.అన్ని విధాలుగా ఇప్పుడున్న జిల్లాకు మెలియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటుకు భౌగోళికంగా అన్ని మండలాలకు మధ్యంతరంగా ఉంటుందన్నారు.గిరిజనేతర కులాలను షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చాలని రాజకీయ నాయకులు ఓట్ల కోసం అనేక తప్పుడు ప్రయత్నాలు చేస్తు కొంతమంది శాసనసభ్యులు బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో మాట్లాడుతుంటే ఆదివాసి రిజర్వుడ్ స్థానాల నుండి గెలుపొందినటువంటి ఆదివాసి ఎమ్మెల్యేలు మౌనం పాటించడం బాధాకరం, మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందినటువంటి మాశ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందా,పలాస నియోజవర్గం ఎమ్మెల్యేగౌతు.శిరీష,ఆముదాలవలస నియోజవర్గ ఎమ్మెల్యే కూన.రవికుమార్ ఈముగ్గురు ఆదివాసి సమస్యల పైన శ్రీకాకుళం జిల్లాకు ఐటీడీఏ కోసం అసెంబ్లీలో గళం ఎత్తడం చాలా ఆనందదాయకమని వీరిని చూచైనా ఆదివాసి సమస్యల పైన అసెంబ్లీలో మాట్లాడాలని ప్రస్తుత ఏడు మంది ఎస్టీ శాసనసభ్యులకు గుర్తు చేశారు. ఇలాంటి ప్రయత్నాలని ఆదివాసీలంతా ఐక్యంగా ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు.నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష హోదాలో ఎన్నికల ప్రచారంలో పలాస బహిరంగ సభ పాతపట్నం బహిరంగ సభలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శ్రీకాకుళం జిల్లాకు ఐటిడిఎ ఇస్తామని మాటఇచ్చారని మాటను నిలబెట్టుకోవాలని వాబ.యోగి ప్రభుత్వానికి గుర్తు చేశారు.ఈకార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు వంకల.మాధవరావు,కె.కళ్యాణ్ కృష్ణ,కె. పొలారి ఐఎఫ్టియు ప్రధానకార్యదర్శి,సర్పంచులు,జమ్మయ్య,భాస్కర్ రావు,పాపారావు,ఆదివాసి సంక్షేమ పరిషత్ సభ్యులు గణేష్,శ్రీను, మన్మధ, సురపు నాయుడు,సోమేశ్,మోహన్,జి. పద్మ,జి.బుజ్జి,గొద్దురు.ప్రమీల,ఆదివాసి మహిళలు పాల్గొన్నారు.



## ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం

చీడికాడ అస్త్రం ప్రతినిధి : చీడికాడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు సాధికారక సంస్థ ప్రకృతి వ్యవసాయ విభాగం చీడికాడ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకం కార్యక్రమాన్ని సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు. ప్రకృతి వ్యవసాయ శాఖ మార్కెటింగ్ తొగ్గ వాసు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పండించిన కూరగాయలను విక్రయానికి సిద్ధం చేయగా చీడికాడ ఎంపీడీవో వి హేమ సుందర్ రావు స్టాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో రసాయన ఎరువులతో పండించిన కూరగాయలు కారుచౌకగా లభిస్తున్నాయని, వినియోగదారులు చంకగా వస్తున్న వాటిపై ఆకర్షితులవుతారని, కావున ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగుచేసిన కాయగూరలను రైతులకు అందుబాటులో ఉండే విధంగా అవగాహన కల్పించడమే కాకుండా చౌకగా విక్రయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు, ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, ఉపాధి హామీ సిబ్బంది ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను కొనుగోలు చేశారు, ఇదేవిధంగా ప్రతి సోమవారం చీడికాడ తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం వద్ద విత్రియ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలో ప్రకృతి వ్యవసాయం అభివృద్ధిపరిచేందుకు కృషి చేస్తున్న సిబ్బందిని ఎంపీడీవో అభినందించారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

### ఒకరు ఆబ్సెంట్



చీడికాడ అస్త్రం ప్రతినిధి : మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని తొమ్మిది ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వీలుగా చీడికడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మంచాల ఆదర్శ పాఠశాల, కోనాం బాలయోగి గురుకుల పాఠశాల లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 167 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సిన 166 మంది హాజరయ్యారు, అయితే ఓ విద్యార్థి మృతి చెందడంతో పరీక్షలకు హాజరు కాలేకపోయారని డిపార్ట్మెంటల్ అధికారి పరదేశి తెలిపారు. మంచాల ఆదర్శ పాఠశాలలో 186 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 186 మంది హాజరయ్యారని పరీక్షల నిర్వహణ అధికారిని సిహెచ్ వెంకటలక్ష్మి తెలిపారు. కోనాం బాలయోగి గురుకుల బాలిక ఉన్నత పాఠశాలలో 120 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 119 మంది పరీక్షలకు హాజరయ్యారని రెగ్యులర్ విద్యార్థి ఒకరు ఆబ్సెంట్ అయ్యారని, ప్రైవేట్ విద్యార్థి మొదటి రోజు పరీక్షలకు హాజరు అయ్యారని పరీక్షా కేంద్రం నిర్వహణ అధికారి గోవిందరావు తెలిపారు. మండలంలోని తొమ్మిది పాఠశాలలకు చెందిన 470 మంది విద్యార్థులు, ప్రైవేట్ విద్యార్థులు 17 మంది పరీక్షలకు హాజరు కావలసి ఉంది. వీరికి విలువ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్ష చంద్రన్న వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ పోలీస్ సిబ్బందిని స్థానిక ఎస్సై బి సతీష్ నియమించారు. మొదటిరోజు ఎటువంటి ఘటనలు జరగకుండా ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయి.



## విషపూరితమైన ఏడాకుల చెట్లు తొలగింపు

### కార్యదర్శి సన్యాసిరావు

చీడికాడ అస్త్రం ప్రతినిధి : మానవాళికి అనారోగ్యానికి గురి చేసే విషపూరితమైన ఏడాకుల చెట్లను తొలగించినట్లు పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు తెలిపారు. గతంలో అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటారని అవి పెరిగి వృక్షాలుగా మారాయన్నారు. అయితే పర్యావరణానికి ఇబ్బందులు కలగజేస్తూ మానవాళికి అనారోగ్యానికి గురి చేసే గుణం కలిగిన ఏడాకుల చెట్లను నిర్మూలించాలంటూ వైద్యుల ఆదేశాల మేరకు చీడికాడ మండల కేంద్రంలో గల ఏడాకుల చెట్లను తొలగించడం జరిగిందన్నారు. పర్యావరణానికి హాని కల్పించడమే కాకుండా మానవాళికి అనారోగ్యానికి గురి చేసే ఈ చెట్లు తొలగించడం ద్వారా ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించగలమన్నారు. ఇదే కాకుండా పంచాయతీ పరిశుభ్రతగా మార్చి పంచాయతీ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యం తో ఉండే విధంగా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.

## గృహ నిర్మాణదారులకు నిధులు పెంపు

### గృహ నిర్మాణ శాఖ ఏఈ సూరిబాబు



చీడికాడ అస్త్రం ప్రతినిధి : పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం మంజూరు చేసే గృహ నిర్మాణ పథకం ద్వారా గృహాలు నిర్మించుకునే వారికి కూటమి ప్రభుత్వం నిధులు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిందని చీడికాడ మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ సూరిబాబు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉందని లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితుల వల్ల ఇల్లు నిర్మించుకోలేకపోతున్నారని భావించిన ప్రభుత్వం గతంలో మంజూరైన ఇళ్లకు నిధులు పెంచుతూ ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎస్ టి లకు 75వేలు, పివి టీజీలకు లక్ష రూపాయలు, ఎస్సీ బీసీలకు 50 వేలు పెంచుతూ ఆదేశాలు జారీ చేశారన్నారు. గతంలో ఇళ్ల నిర్మాణానికి 1,80వేలు ఇచ్చేవారిని దానికి అదనంగా సామాజిక వర్గాల వారుగా పెంచిన నిధులను అందజేస్తారన్నారు. లబ్ధిదారులు గమనించి తమ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.

## వార్డెన్,ఉపాధ్యాయులను బలిపశువులను చేస్తున్న ఐటీడీఏ !!!?: ఆదివాసీ పార్టీ



చింతపల్లి అస్త్రం ప్రతినిధి: ఐటిడిఏ అధికారులు తమ తప్పిదాలనుకప్పిపుచ్చుకోవడానికి ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలవార్డెన్, ఉపాధ్యాయులను బలిపశువులను చేస్తున్నారని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు.గత కొంత కాలంగా ఆశ్రమ పాఠశాలలో పిల్లలు చనిపోవడంబాధకరమని,చనిపోవడానికి కారణంగాచూపుతూ, పిల్లల బంధువులను సంతృప్తి పరిచేందుకు వార్డెన్,ఉపాధ్యాయులను విధుల నుండి కొన్ని రోజులు సస్పెండ్ చేయడం తప్ప అసలు చనిపోకుండా ఉండేందుకు చర్యలు తీసుకోకపోవడం ఐటీడీఏ అధికారుల తప్పిదమని,ఆశ్రమ పాఠశాలలో వరుస సంఘటనలు జరుగుతున్న సమయంలో వార్డెన్,ఉపాధ్యాయులను మాత్రమే ఆ సంఘటనలకు బాధ్యులను చేయడం తప్పా, వారి పై అధికారులైన ఎటిడబ్ల్యూ, డిడి,పిఓ లకు బాధ్యత లేదా అని,పాఠశాలల్లో నీటి సదుపాయం లేదు,ప్రహరీ గోడలు లేవు,వాచ్ మెన్ లు, హెల్త్ అసిస్టెంట్లు నియామకం లేదు.వీటన్నికి వార్డెన్, ఉపాధ్యాయులు బాధ్యులౌతారా,గతంలో చాలా సార్లు ఈ విషయంపై ప్రభుత్వానికి తెలపామని,పాఠశాలలో నీటి సదుపాయం లేకపోవడం వల్ల పిల్లలు ఊట గెడ్డలకు, కాల్వలకు వెళు తున్నారని,పిల్లలు బయటకు వెళ్ళకుండా చూసుకోవడానికి వాచ్ మేన్ ఉండాలి,కానీ పాఠశాలలో ప్రభుత్వం వాచ్ మేన్ లను నియామించలేదు,పిల్లల ఆరోగ్యం బాగోలేకపోతే వారిని హస్పటల్ కు తీసుకొని వెళ్ళడానికి హెల్త్ అసిస్టెంట్లు ఉండాలి కానీ హెల్త్ అసిస్టెంట్లను ప్రభుత్వమేనియమించలేదు,గిరిజన సంక్షేమ పాఠశాలలో మాత్రమే ఈ నియమకాలు లేవు,అదే ఎపిఆర్,కస్తూర్బా పాఠశాలలలో సెక్యూరిటీ గార్డులను మరియు హెల్త్ అసిస్టెంట్లనునియమించారు.ఐటిడిఏ ఆధ్వర్యంలో నడుస్తున్న సంక్షేమ పాఠశాలలు సమస్యలకు నిలయంగామారాయి.అధికారులకు ఈ సమస్యలన్నీ తెలిసిన పట్టించుకోవడం లేదు,కానీ నెలకు ప్రతి వార్డెన్ దగ్గర నుండి పై అధికారులకు ఒక పిల్లవాడు నుండి రూ.55 వెళ్తున్నట్లు సమాచారం ఉందని,సంక్షేమ పాఠశాలలో సమస్యలను అధికారులు పరిష్కరించకపోతే కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని కూటమి నాయకులు కూడా ఆలోచించి,ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## భక్తి శ్రద్ధలతో వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర విగ్రహ ప్రతిష్ట



చోడవరం అస్త్రం ప్రతినిధి : చోడవరం కో- ఆపరేటివ్ కాలనీ ద్వారకానగర్ లో వెలసి ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో దక్షిణ భాగంగా వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్టోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవరాపల్లి మండలం మామిడిపల్లి వాస్తవ్యులు పంచాద పెద నారాయణ మూర్తి కుమారుడు ముత్యాల నాయుడు, నాగలక్ష్మి దంపతులచే నవగ్రహ హోమము, యజ్ఞము, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి యంత్ర పూర్వక విగ్రహ ప్రతిష్టాపన ఉదయం గం. 8.40 లకు బ్రహ్మశ్రీ పాకల కామేశ్వరరావు, పాకల కాశీ విశ్వనాథ శాస్త్రి బృందం చే వేద, శాస్త్రోక్తముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపురెడ్డి రాజు నాయుడు, శానాపతి శ్రీనివాసరావు, విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ ప్రాత రాజశేఖర్, బిజెపి మండల అధ్యక్షుడు కందర్ప రమణమూర్తి, కాశీరాజు, అర్చకులు జి.రాజేష్ , పంచాద నారాయణమూర్తి పాల్గొన్నారు. అనంతరం భక్తులకు పులిహోర, చక్కెర పొంగలి ప్రసాద వితరణ జరిపారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలో రెండు పరీక్షా కేంద్రాల్లో పది పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పది గదుల్లో 230 మంది, తెనుగుపూడి 9 గదుల్లో 204 మంది పరీక్షలు రాశారు . తెనుగుపూడి విద్యార్థులు బస్సులో రాగా వివిధ పాఠశాల విద్యార్థులు ఆటోల్లో వచ్చారు. కెజీబీవీకి చెందిన డి. తనుశ్రీ హాస్పటల్లో పచ్చ కామెర్లుతో చికిత్స పొందుతూ నేరుగా పరీక్షా కేంద్రానికి వచ్చింది. సుమారు 15 కిలోమీటరు దూరంలో ఉన్న బి.కింతాడ నుంచి వికలాంగు విద్యార్థులను తల్లిదండ్రులు పరీక్షా కేంద్రానికి దగ్గరుండి తీసుకొచ్చారు. దేవరాపల్లికి చెందిన సిమ్మ గౌరీ తల్లితండ్రుల సహకారంతో పరీక్షా కేంద్రానికి హాజరయింది. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు 144 సెక్షన్ విధించారు. రెండు పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలకు చీఫ్ సూపరెండెంట్లుగా అజాక్, బి. పడాల్ దాసు తదితరులు.

సమాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
6
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం 18-3-2025

# చోడవరం మండలంలో ఇసుక మాఫియా!!!

- నిబంధనలకు విరుద్ధంగా తరలింపు!
- రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక దోచేస్తున్న బడా మాఫియా!!!
- పట్టపగలే దర్జాగా తరలింపు?
- చోద్యం చూస్తున్న అధికారులు! • నోరు మెదపని ప్రజాప్రతినిధులు !





**చోడవరం అస్త్రం ప్రతినిధి :** నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక మాఫియా ఇసుకన తరలించి జేబులు జంకు బొంకు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడ ఇసుక తీసి దర్జాగా వీటిని నిరోధించాల్సిన అధికారులు చోద్యం చూస్తూ నోరు మెదపకపోవడంతో ఇసుకాసురులు రెచ్చిపోయి చట్టాలను తుంగలో తొక్కి తరలించి తమ గల్లా పెట్టెలు నింపుకుంటున్నారని ఆరోపణలు లేకపోలేదు. అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని జీవ నదులైన శారద పెద్దేరు, బొద్దేరు నదుల్లో రాత్రి, పగలు తేడా లేకుండా అక్రమ ఇసుక తవ్వకాలు, తరలింపు జోరందుకున్నాయి. అక్రమంగా తవ్విన ఇసుకను పట్టపగలే పట్టణాలకు బడా ఇసుక మాఫియా దారులు భారీగా తరలిస్తున్నారని నదీ పరీవాహక గ్రామాలైన భోగాపురం, జుత్తాడ ముద్దుర్తి గౌరీపట్నం విజయరామరాజుపేట చౌడువాడ మార్కండేయ తదితర గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నదుల్లో అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా విలువైన ప్రభుత్వ కట్టడాలు వంతెనలు కుప్పకూలిపోపోతూ ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని, ఇసుక అక్రమ రవాణా తో గ్రామాలు పట్టణాల్లోని రహదారులు గోతులమయంగా మారాయని ప్రజా, మహిళ సంఘాలు ఆరోపిస్తున్నారు. నదుల్లో ఇసుక అక్రమ తవ్వకాలు నిరోధించే నాథుడే కరువయ్యాడు. అధికార పక్ష కూటమి నేతల అండదండలతో గ్రామాల్లో ద్వితీయ శ్రేణి అధికారపక్ష నేతలు ఇసుక మాఫియాకు అండగా నిలుస్తున్నారు అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు ఇసుక మాఫియాను నిలువరించకపోతే రహదారులు, విలువైన ప్రభుత్వ కట్టడాలు శిధిలమయ్యే ప్రమాదం ఉందని ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి.





## లక్ష్మీపురం హై స్కూల్ కు సైన్స్ ల్యాబ్ పరికరాలు వితరణ

**చోడవరం అస్త్రం ప్రతినిధి :** మండలంలోని లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా రూ.1,50,000లు విలువైన సైన్స్ ల్యాబ్ పరికరాలను కెనరా బ్యాంక్ ఏ.జి.ఎం పి. మధుసూదన రావు అందజేశారు.ఈ సందర్భంగా, కెనరాబాంక్ ఏ.జి.ఎం. పి. మధుసూదనరావు మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాల, విద్యార్థులకు, సైన్సు సబ్జెక్టు అర్థం చేసుకోవడానికి, ప్రయోగాలు చేయడానికి, ఉపాధ్యాయుల భోధనలో ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ విధంగా తమ బ్యాంకు ద్వారా, పాఠశాలకు, సహాయపడటం ఎంతో ఆనందన్నిస్తోందన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్సు లాబ్ ను కెనరా బ్యాంక్ అధికారులు ఆవిష్కరించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతగా గుర్తించి తమ పాఠశాలకు విలువైన సైన్స్ పరికరాలు అందజేసిన కెనరా బ్యాంకుకు అధికారులకు గ్రామస్తులు, పెద్దలు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.వి. జగన్నాథరావు మాట్లాడుతూ ఇదే విధంగా లక్ష్మీపురం హైస్కూల్లో చదువుకుని ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్నతమ పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎస్. ఆది గణపతినాయుడు, మాజీ సర్పంచ్ ఎస్.సత్యారావు, స్కూలు కమిటి చైర్మన్ నరసింగరావు, పూర్వవిద్యార్థులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, గణేష్, రాజు, ఈశ్వరరావు మాస్టార్లు, పాఠశాల ఉపాధ్యాయులు రమణమూర్తి, కొండలరావు, సత్యనారాయణ, సూర్యనారాయణ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పసుపు రంగు దుస్తులు!!!

### పదవ తరగతి పరీక్షల్లో డ్రెస్ కోడ్!!

### మార్కుల కోసమే నా జిమ్మిక్కులు ???



చోడవరం అస్త్రం ప్రతినిధి : రాష్ట్రమంతా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అవ్వగా చోడవరం పరిక్ష కేంద్రంలో పసుపు రంగు బట్టలతో విద్యార్థులు హాజరు కావడం పై పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేట్ పాఠశాలలలో విద్యాభ్యాసం చేసిన వారు గతంలో యూనిఫారాలతో తరగతులకు హాజరయ్యేవారు. పరీక్షల సమయంలో ఎవరికి నచ్చిన బట్టలు వారు వేసుకొని పరీక్షలకు హాజరు కావడం రాష్ట్రమంతా కొనసాగుతోంది. కానీ చోడవరంలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలకు ఒక ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పసుపు రంగు బట్టలు వేసుకొని పరీక్షకేంద్రానికి హాజరు కావడం సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చోడవరంప్రైవేట్ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన పదో తరగతి విద్యార్థులు పసుపు రంగు బట్టలు వేసుకుని రావడం వల్ల ఆ పాఠశాల కు చెందిన వారిగా గుర్తించి పరీక్షల్లో పాస్ జరిగేలా సంబంధిత పరీక్షా నిర్వాహకులు చూసే విధంగా ఏర్పాట్లు చేసి ఉంటారని అందుకే పసుపు రంగు బట్టలు వేయించి పంపించారని ఆరోపణలు వెల్లువుతున్నాయి.డ్రెస్ కోడ్ అధికార పార్టీ రంగు ను సూచిస్తుందని ఈ రంగును బట్టి పాఠశాల అధికార పార్టీకి చెందినదిగా భావించి మార్కులు వచ్చే విధంగా ఏర్పాట్లు చేశారనే విమర్శలు లేకపోలేదు. పరీక్షల్లో అందరూ సమానులే అందరికీ ఒక రీతిలో పరీక్షలు నిర్వహించాలి అనే ప్రభుత్వ లక్ష్యం ఇక్కడ కనిపించలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో వేసి చూడాల్సిందే.



## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 ఫిర్యాదులు

### సంబంధిత పోలీసు అధికారులకు తక్షణ చర్యలకు సూచన

### జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు

అనకాపల్లి, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలోసోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 40 ఫిర్యాదులు వచ్చాయి.వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత వ్యవహారాలు వంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించారు.జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు స్వయంగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులకు తక్షణ విచారణ జరిపి, చట్టపరంగా సత్వర పరిష్కారం కల్పించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు."ప్రతి ఒక్కరికీ న్యాయం అందించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పరిశీలించి, బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటాం" అని అదనపు ఎస్పీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సై డి.వెంకన్న అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి



మంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి: అల్లూరి సీతారామ రాజు జిల్లా, ముంచింగిపుట్ మండలంలో, అంగన్వాడీ కార్యకర్తల సమావేశం లో సిఐటియు మండల కార్యదర్శి, కె శంకర్ రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అంగన్వాడీ లకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసాయని, గత వైసీపీ ప్రభుత్వం కూటమి సర్కార్ గతంలో లాగే ఒకే విధంగా పరిపాలన ఉందని, ఇందులో తేడ ఏమి లేదని, కూటమి ప్రభుత్వం వస్తే సమస్యలు తీరుతుందని భావించిన నిరాశే ఎదురయిందన్నారు. రోజు రోజు నిత్యం ధరలు, పెరుగుతుపెరుగుతున్నాయి కాని అంగన్వాడీ ల వేతనాలు పెంచ లేదని, మేను చార్జీలు,గ్యాస్ లు అందించడం లేదన్నారు. ఆన్లైన్ విధానం వల్ల లబ్దిదారులకు గర్భణి, బాలింత లకు 7 నెలల నుండి 3,సం"పిల్లలకు ఆధార్ ఉండాలాన్నారని, దీనివల్ల తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. పోటో క్యాసర్ అయిన లబ్ధిదారులకు మాత్రమే రేషన్ వస్తాయని. ఈ పద్ధతి మార్చాలని, ఈ విధానం ప్రభుత్వం మానకోవలని, తెలాంగాణ రాష్ట్రం మాదిరిగా ఆంధ్ర ప్రదేశ్ లో వేసవి కాలం వంటి పూట సెంటర్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గిరిజన సంఘం మండల నాయకులు ఎం ఎం శ్రీను, లక్ష్మి పురం సర్పంచ్ కె త్రినాధ్ పాల్గొన్నారు.



## వాసవి యూత్ క్లబ్ అధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం

చోడవరం వస్త్రం ప్రతినిధి: పది పరీక్షలు ప్రారంభం, పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో భాగంగా చోడవరం శ్రీ వాసవి క్లబ్ అధ్వర్యంలో, దాతలు సహకారం తో పాత బస్టాండ్ అవరణలో కనకదుర్గ కోవెల ఎదురుగా సప్తగిరి లేడీస్ కార్నర్ వద్ద సోమవారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. పది విద్యార్థు లకు పరీక్షల్లో అలసట, దాహం కొరకు ఓ.ఆర్.ఎస్.పంపిణి చేశారు. బాటసారులు, పాదచారులు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఎంతగానోఉపయోగపడుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెడ్.సి. కొల్లూరు మణికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెన్నం రాజు, కార్యదర్శి విన్నకోట రాజేష్, కోశాధికారి అద్రేపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కేతవరపు రామకృష్ణ, వి. కే.ఎస్.పి ఇన్చార్జ్ బత్తుల శ్రీనివాస్ క్లబ్ డైరెక్టర్స్ అండ్ సభ్యులు పాల్గొన్నారు.ఓ.ఆర్.ఎస్. డ్రింకులు ఇమీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ పూసర్ల కిరణ్ మజ్జిగ పంపిణీకి పెరుగు, వి. కృష్ణాజి, కొత్త రాజు, నూకరాజు, హరి, విజయ భాస్కర్, రంగనాథ్ లు సహకారం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## షుగర్ ఫ్యాక్టరీ వద్ద 21న జరుగు మహాధర్నాని జయప్రదం చేయాలి

### రైతు సంఘాలు పిలుపు.



చోడవరం, అస్త్రం ప్రతినిధి : గోవాడ సుగర్స్ వద్ద ఈ నెల 21న తలపెట్టిన మహాధర్నా ని జయప్రదం చేయాలని రైతు సంఘాలు పిలుపు నిచ్చాయి. ఏ.పి. రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారంలో పాల్గొన్న ఏ.పి. రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ చోడవరం షుగర్ ఫ్యాక్టరీ లాభాల బాటలో వుండేదని, ఫ్యాక్టరీని అమ్మివేయాలనే ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే, ఫ్యాక్టరీ ఎండీ (మేనేజింగ్ డైరెక్టర్) కలిపి ఫ్యాక్టరీని నిరంతరంగా క్రషింగ్ నిలుపుదల చేస్తున్నారన్నారు. ఎడ్లుబండతో ఫ్యాక్టరీ కి చెరుకు తీసుకుని వచ్చిన రైతుల ను నానా ఇబ్బందులు కు గురించేస్తున్నారని, కనీసం పశువులకు నీరుగాని, గడ్డిగాని లేక ఇబ్బంది పడుతున్నారని, విపరీతంగా దోమలు కరిచేసి రైతులు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ఏ.సి.రూముల్లో గడిపే ఎం.డి, ఎమ్మెల్యే కు రైతాంగం పడే బాధలు చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్ర అప్పారావు మాట్లాడుతూ ఫ్యాక్టరీని ప్రైవేట్ వ్యక్తులకి అమ్మాలని ఆలోచనతో ఒక వ్యూహంగా ఫ్యాక్టరీ ని నష్టాలు బాటలో తోసి వేస్తున్నారని గతంలో రైతులు పాలకవర్గం మీద ఎదురు దాడి చేసే సందర్భం మరలా పునరావృతం ఏర్పడతుందని అన్నారు. కట్టలు తెంచుకొన్న అవేశం తో చెరకు రైతులు ఉన్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే షుగర్ ఫ్యాక్టరీ పర్యవేక్షణ, గాడి లో పెట్టే ప్రయత్నం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. దీని వెనుక బడా మాఫియా వ్యూహము రచిస్తున్నారన్నారు. కార్మికులు, కర్షకుల సహకారంతో నడుస్తూ, రెండు నియోజకవర్గాల్లోని 25 వేల సభ్య రైతులు, కార్మికులు, సుమారు లక్షల మంది వ్య.కా లు ఉపాధి పొందే ఫ్యాక్టరీను కాపాడుకునే బాధ్యత రైతులందరిది అని తెలియజేసారు. 21న మహా ధర్నా విజయవంతం చేసి, మన ఫ్యాక్టరీ మనం కాపాడుకోవలసిన అవసరం ఉందని, నిరాహార దీక్షకు కూడా రైతులందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఫ్యాక్టరీ రైతులు ఉన్న గ్రామాల్లో రైతు సంఘాలు వారు ప్రచారం చేస్తూన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి సత్యనారాయణ, జిల్లా రైతు సంఘం నాయకులు శివ పాల్గొన్నారు.

7

సామాన్యుడి ఆయుధం

T/AP/2024/0304/1072/41

# అస్త్రం

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

విశాఖపట్నం అనకాపల్లి

అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం 18-3-2025



## “మీకోసం”కార్యక్రమం తో సమస్యలు పరిష్కారం

ఎంపీడీవో ఏవివి కుమార్.

అనంతగిరి, అస్త్రం ప్రతినిధి: అనంతగిరి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి 1:00 వరకు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఎంపీడీవో ఏవి కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకి సంబంధించి రెండు అర్జీలు స్వీకరించినట్టు తెలిపారు.మరొకటి విద్యుత్ మీటర్కు సంబంధించి ఎల్ పి సి కొరకు అర్జీ స్వీకరించామని మొత్తం మీకోసం కార్యక్రమంలో మూడు దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల ద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కారం చేయడానికి ప్రయత్నిస్తామని ఎంపీడీవో తెలిపారు.ప్రతి సోమవారం మండల కేంద్రంలో జరిగే మీకోసం కార్యక్రమానికి ప్రజలు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి మాణిక్యంతో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

సిఐ సన్యాసినాయుడు..




హుకుంపేట, అస్త్రం న్యూస్: హుకుంపేట మండల కేంద్రంలలోని జరగనున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని పాడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు ,పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి సెల్ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, పర్సులు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. పరీక్ష కేంద్రాల సమీప ప్రాంతాల్లో పరీక్షలు ముగిసేంతవరకు జిరాక్స్/ప్రింటింగ్ సెంటర్లు మూసివేయాలని తెలిపారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగడానికి పోలీస్ శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు హుకుంపేట పోలీస్ సిబ్బంది గురయ్యా రు హెమంత్ కళ్యాణం పాల్గొన్నారు.

## కొవ్వూరులో రైలు నిలపాలని వినతి

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : కొవ్వూరు రైల్వేస్టేషన్లో రైళ్లను నిలపాలని కోరుతూ రైల్వే పరిరక్షణ సమితి సభ్యులు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ భావన రత్నకుమారికి, కమిషనర్ నాగేంద్ర కుమార్ కి వినతి పత్రం ఇచ్చారు. కరోనాకు ముందు ఆగిన అన్ని రైళ్ళను కొవ్వూరు రైల్వేస్టేషన్లో నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. రైళ్లు ఆగే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.



# హాస్టల్ వార్డెన్ విధులకు డుమ్మాపై ఎమ్మెల్యే ఆగ్రహం

హుకుంపేట, అస్త్రం ప్రతినిధి : హుకుంపేట మండల పరిధిలో గల గూడా బాలికల ఆశ్రమ పాఠశాల,స్థానిక ఇంగ్లీష్ మీడియం బాలికల ఆశ్రమ పాఠశాలను అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం సందర్శించి అసహనానికి గురయ్యారు. సంఘటన సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఇంగ్లీష్ మీడియం స్కూల్ తనిఖీ చేసినప్పుడు ఒక టీచర్ తప్ప మిగిలిన ఉపాధ్యాయులు లేకపోవడం ఇంకో కారణం గూడా ఆశ్రమ పాఠశాలలో వారం రోజులుగా మెనూ సక్రమంగా అమలు జరగలేదు.వారంలో పెట్టాల్సిన చికెన్ కూడా సక్రమంగా పెట్టకపోవడమే కారణం. సోమవారం ఎమ్మెల్యే గిరిజన ప్రాంతంలో విద్య రంగం బాగుండాలి గిరిజనులందరూ మంచి స్థాయి లో ఉండాలని తపన తాపత్రయంతో ఆయన పరిపాలన కొనసాగిస్తున్నారు. సోమవారం ఆయన ఆగ్రహం అయ్యేందుకు గల ముఖ్య కారణం మెనూ కోసం కాదు ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉపాధ్యాయులు తీరు బాగులేకే ఆగ్రహానికి గురయ్యారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితమే ఇదే పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి ప్రమాదానికి గురై కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నాడు ఆ విద్యార్థి నేడు ఆసుపత్రి పాలవడానికి గల కారణం ఉపాధ్యాయుల నిర్లక్ష్యమేననే విషయం అందరికీ తెలిసిందే దేవుడి దయ వల్ల విద్యార్థి ప్రాణ హాని నుండి బయటపడ్డాడు పెద్ద విపత్తు నుండి బయటపడ్డాం అనే ఆలోచన కూడా లేకుండా ఒక ఎమ్మెల్యే పాఠశాల తనిఖీకి వెళ్లేటప్పుడు ఉపాధ్యాయులు లేకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు అనే ప్రచారం కొనసాగుతుంది. ఏదేమనప్పటికీ అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మన్యంలో విద్యార్థులు భవిష్యత్తుపై అహర్నిశలు ఆలోచించడం చాలా ఆనందకరంగా ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఒక మైనర్ బాలుడికి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఒక వంట మనిషి వాహనం ఇవ్వడం తప్పు మరోవైపు పాఠశాలలో పరీక్షలు జరుగుతున్న సమయంలో స్టడీ అవర్ లో ఉండాల్సిన కుర్రాడు బయట ప్రమాదాన్ని గురయ్యాడంటే మరి సంబంధిత అధికారులు ఏమిటి చేస్తున్నారు. ప్రమాదం కూడా భారీగా జరగడంతో విశాఖ కేజీహెచ్ లో ప్రస్తుతం వైద్యం పొందుతున్నాడు ఒకవేళ చనిపోతే పరిస్థితి ఏమిటి అనే కోణంపై జిల్లా అధికారులు ఎటువంటి



చర్యలు తీసుకుంటున్నారు అనే విషయంపై పిల్లలు తల్లిదండ్రులు వేచి చూస్తున్నారు. బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటే రాబోయే రోజుల్లో ఇటువంటి ఘటన పునరావృతం కాకుండా ఆశ్రమం పాఠశాలల్లో మా పిల్లలకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పిస్తారనే నమ్మకంతో తల్లిదండ్రులు ఉన్నారు. ఈ సంఘటనపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారు అనేది వేచి చూడాల్సిందే.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు తక్షణమే రద్దు చేయాలి

1/70 చట్టం అమలు పై రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరినీ ఖండించండి.

గిరిజన సలహా మండలినీ తక్షణమే నియమించాలి.

ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పలనరస,జడ్పిటిసి దీసరి గంగరాజు డిమాండ్...

అనంతగిరి, అస్త్రం ప్రతినిధి: ఆదివాసి చట్టాలను ధిక్కరించి కార్పొరేట్ కంపెనీలకు కేటాయించిన హైడ్రో పవర్ ప్రాజెక్టులకు అనుమతిని తక్షణమే రద్దు చేయాలని సిపిఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ కార్యదర్శి పి అప్పలనరస డిమాండ్ చేస్తారు.సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అనంతగిరి మండలంలో ప్రజా చైతన్య యాత్రను నిర్వహించారు. చిట్టెంపాడు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ప్రాంతం నుండి అనంతగిరి మండల కేంద్రం వరకు సుమారు ఆరు కిలోమీటర్ల వరకు మూడు గ్రామాలను కవర్ చేస్తూ ప్రజా చైతన్య యాత్ర ఉత్సవంగ సాగింది. పెద్దబిడ్డ,టోకూరు పంచాయతీ నుండి అత్యధికమైన బాధిత ప్రజలు,పీసా కమిటీ సభ్యులు,గ్రామ వార్డు సభ్యులు,సర్పంచులు మాజీ సర్పంచ్లు తాజా మాజీ ఎంపీటీసీలు,జడ్పిటిసి గంగరాజు నాయకత్వంలో తదితరులు పాల్గొన్నారు.అనంతగిరి మండల కేంద్రంలో పాదయాత్ర నిర్వహిస్తూ స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద కార్యకర్తలతో ప్రజా చైతన్య యాత్ర చేరుకునీ తహసీల్దార్,ఎంపీడీవో లకు వినతిపత్రంను నాయకులు సమర్పించారు.అనంతరం ఎం.పి.డి.ఓ కార్యాలయంలో జరిగిన సభకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి టోకూరు పంచాయితీ సర్పంచ్ కిలో మోస్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస మాట్లాడుతూ..ఆదివాసి చట్టాలను ధిక్కరించి హైడ్రో పవర్ ప్రాజెక్టులను కార్పొరేట్ కంపెనీలకు కేటాయించడం రాజ్యాంగ యుద్ధం మని,తక్షణమే అనుమతులను రద్దు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తోందని అన్నారు. అటవీ ప్రాంతాల్లో ఉన్న సహజ వనరులను దోచుకోవడానికి కార్పొరేట్ కంపెనీల అడ్డుగా ఉందని 1/70 చట్టాలను బలహీనం చేస్తున్నారని,అందుకే కొంత మంది ప్రజా ప్రతినిధులు ఆదివాసీలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.ఆదివాసీల 48 గంటల మన్యం బంద్ కు స్పందిస్తూ 1/70 చట్టాన్ని సవరించాలని ప్రభుత్వానికి లేదని ముఖ్యమంత్రి ప్రకటించారని,కానీ మరో పక్క చట్టానికి వ్యతిరేకంగా కార్పొరేట్ కంపెనీల అటవీ ప్రాంతాల్లో సహజ వనరులను అప్పగించడం సరికాదని విమర్శించారు. అర్హత ఉన్న ఆదివాసులకు అటవీ,పోడు భూములకు పట్టలివ్వకుండా తీవ్రమైన ఆంక్షలు విధిస్తున్న ప్రభుత్వాలు ప్రవేట్ సంస్థలకు అనంతగిరి మండలంలో నాలుగు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పను కేటాయించడం సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకమైనాదని అన్నారు.అటవీ హక్కుల చట్టం అమలు చేయకుండా, పీసా చట్టం,1/70 చట్టం అమలో ఉన్నంతవరకు ప్రభుత్వాల చట్టవ్యతిరేక కేటాయింపులు చెల్లదని,ప్రభుత్వ వైఖరి వల్ల గ్రామాల్లో భయ-భ్రాంతుల కు గురి అవుతున్నారని అన్నారు.(టి.ఏ.సి) గిరిజన సలహా మండలి నీ తక్షణమే నియమించాలని,గిరిజన




హక్కుల, చట్టాలు అమలు పై చర్చించాలని కోరారు.అనంతగిరి మండలం జడ్పిటిసి దీసారి గంగరాజు మాట్లాడుతూ.. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మిస్తే సుమారు 4000 ఎకరాల భూమి మునిగిపోయే అవకాశం ఉందని,సుమారు 40 గ్రాముల ఆదివాసి ప్రజలు నిర్వసితులయ్యే అవకాశం ఉందని అన్నారు.హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కోసం సర్వేకు వచ్చే వారిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.పీసా కమిటీలా అనుమతి కూడ లేకుండా అడ్డగోలుగా అటవీ ప్రాంతాల్లో కేటాయింపులు చేయడం న్యాయం కాదని అన్నారు.అనంతగిరి మండలంలో ప్రజా చైతన్య యాత్ర చాలా విజయవంతంగా జరుగుతుందని ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత ఉమ్మడి సమస్య పరిష్కరించకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.గ్రామాల్లో మౌలిక వసతులు లేవని,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మండలంలో పర్యటన తరువాత కూడా గ్రామాల్లో అభివృద్ధి చేయడంలేదని, త్రాగడానికి నీరు కూడా దొరకడం లేదని అన్నారు.సచివాలయంలో స్థాయిలో దరఖాస్తు చేసుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య,సీపీఎం నాయకులు సోమెల నాగులు,సీవేరి కొండలరావు,వంతల బుద్రయ్య,కాకర సింగులు,గెమ్మెల భీమరాజు,పెద్ద బిడ్డ ఎంపిటిసి సభ్యులు జయశ్రీ,మహిళా సంఘం నాయకులు దీసరి దేముడమ్మ, స్వాభి కాసులమ్మ,దీసరి శ్రావాణి,జన్ని దేవి,వార్డు సభ్యులు శిరగం ప్రసాద్,గుజ్జెల పద్మ,పూజరి లక్ష్మణ్,పీసా కమిటీ సభ్యులు సౌరవెలి సుబ్బారావు,రవి, చిన్నరావు,పాంగి మధు,పెదకోట పీసా ఉపాధ్యక్షుడు నారంగి సింహాచలం, కార్యదర్శి గొల్లోరి ఆనంద్,సప్పి దేముడు,రేగులపాలేం గ్రామపెద్దలు జన్ని ఈశ్వరరావు,కురిసేల ఈశ్వరరావు,సీదరి శంకరరావు బాధిత గిరిజన రైతులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజాహితం... నరేంద్ర మోడీ మంత్రం

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరం.

అరుకు నియోజకవర్గం కన్వీనర్ శెట్టి రాజు.



అనంతగిరి,అస్త్రం ప్రతినిధి : నిత్యం గ్రామాల్లో (భారతీయ జనతా పార్టీ) కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడి మన గిరిజన ప్రాంతానికి ఏమిచ్చాడని ఎవరైనా అడిగితే బీజేపి గ్రామాలకు కేంద్ర బడ్జెట్ క్రింద ప్రతి గ్రామానికి ఈ క్రింద ప్రవేశపెట్టిన పథకాలు అమలైతున్నవి ఆ పథకాలు మన గ్రామానికి అందుతున్నయని ప్రతి భారతీయ పౌరునికి భారతీయ జనతా పార్టీ పంచాయితీ కోఆర్డినేటర్లు, మండల కార్యవర్గ సభ్యులు అవగాహన పరచాలని అరకు నియోజకవర్గం బిజెపి కన్వీనర్ శెట్టి రాజు సూచించారు. భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 28 పథకాలు కోసం ఆయన శుక్రవారం పాత్రికేయులకు వివరించారు. ఉచిత రేషన్ బియ్యం. వ్యక్తిగత మరుగుదొడ్లు. వీధి దీపాలు. చెత్త సేకరణ. గ్రామీణ ఉపాధి హామీ. గ్రామాల లో సిసి రోడ్లు, డ్రైనేజిలు. కేంద్రం ద్వార బీటి రోడ్లు.రైతు వేదికలు. నర్సరీ లో మొక్కల పెంపకం.బాలింతలకు పౌష్టిక హాహారం (అంగన్ వాడి ల ద్వార). స్మశానాక వాటికా. డంపింగ్ యార్డ్. కరోనా వాక్సిన్. ఉజ్వల గ్యాస్ యోజన. కిసాన్ సమ్మాన్ యోజన. ఆయుష్మాన్ భారత్.ఈశ్రం కార్డు. జన్ ధన్ ఖాతాలు. అటల్ భీమా యోజన.రైతులకు ఎరువులపై సబ్సిడీ.సుకన్య సమృద్ధి యోజన. నూతన గ్రామపంచాయితీలకు బిల్డింగ్ లు.గ్రామీణ సడక్ యోజన. ముద్ర లోన్ పథకం. మన గ్రామములో వున్న అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజన పదకం కూడ కేంద్ర ప్రభుత్వముదే.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన క్రింద 7 కోట్ల ఇండ్లకు నిదులు. విశ్వకర్మ యోజన ద్వార వృత్తుల వారికి శిక్షణ లోన్స్.దేశంలో గల, ఎస్టి కులవారికి స్టాండప్, స్టార్టప్ ద్వార సబ్సిడీతో రుణాలు ఇంకా ఎన్నో మరెన్నో, పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అని దిన దిన అభివృద్ధి చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు నరేంద్ర మోడీ.అందరూ బాగుండాలి. అందులో మనం ఉండాలంటే అది కేవలం మోడీ వల్లే బీజేపీ సర్కార్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుందని అరుకు నియోజకవర్గ కన్వీనర్ శెట్టి రాజు వివరించారు.